# టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : మంజాల దాసు

తెలంగాణ బుధవారం, 04 - జూన్ - 2025 సంపుటి : 16 సంచిక : 310 పేజీలు 08 వెల : 6/-




## పార్లమెంటు ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేయాలి

### ప్రధాని మోడీకి 16 ప్రతిపక్ష పార్టీల నేతలు లేఖ

**న్యూఢిల్లీ :** ఏప్రిల్ 22న పహల్గాంలో జరిగిన ఉగ్రవాద దాడి తరువాత జరిగిన పరిణామాలను చర్చించడానికి పార్లమెంటు ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేయాలని ప్రతిపక్ష ఇండియా బ్లాక్ డిమాండ్ చేసింది. ఈ మేరకు మంగళవారం ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి 16 ప్రతిపక్ష పార్టీల నేతలు సంయుక్తంగా లేఖ రాశారు. "మా సమిష్టి, అత్యవసర అభ్యర్థనను ఇండియా బ్లాక్ నాయకులమైన మేము పునరుద్ఘాటిస్తున్నాం. ఉగ్రవాద దాడి, పూంచ్, ఉరి, రాజౌరిలలో పౌరుల హత్య, కాల్పుల విరమణ ప్రకటనలు, జాతీయ భద్రత, విదేశాంగ విధానంపై దాని ప్రభావాల గురించి దేశం ఎదుర్కొంటున్న పరిస్థితిపై తీవ్ర ప్రశ్నలు ఉన్నాయి. భారతదేశ వైఖరిపై అంతర్జాతీయ సమాజంతో చర్చించడానికి ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలకు మద్దతు ఇచ్చాం. ప్రభుత్వం పార్లమెంటుకు కాకుండా విదేశాలకు, మీడియాకు వివ రించింది. దేశ ప్రజలను, వారు ఎన్నుకున్న ప్రతినిధులను చీకటిలో ఉంచింది. అందువల్ల, అఖిలపక్ష నాయకులు తిరిగి వచ్చిన వెంటనే పార్లమెంటు ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేయాలని కోరుతున్నాం. మీరు త్వరగా, సానుకూలంగా స్పందిస్తారని విశ్వసిస్తున్నాం" అని లేఖలో పేర్కొన్నారు. ఈ లేఖలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ వాద్రా, కె.సి వేణుగోపాల్ (కాంగ్రెస్), అఖిలేశ్ యాదవ్ (ఎస్పీ), అభిషేక్ బెనర్జీ (టీఎంసీ), టిఆర్ బాలు (డీఎంకే), కె. రాధాకృష్ణన్ (సీపీఐ(ఎం)), అరవింద్ గణపతి సావంత్ (శివసేన-ఠాక్రే), అభరు కుమార్ సిన్హా (ఆర్జేడీ), మియాన్ అల్తాఫ్ అహ్మద్ (నేషనల్ కాన్ఫరెన్స్), ఈటి మహమ్మద్ బషీర్ (ఐయూఎంఎల్), కె.సుబ్బరాయన్ (సీపీఐ), ఎన్.కె ప్రేమచంద్రన్ (ఆర్ఎస్పీ), జోబా మాఝీ, విజరు కుమార్ హన్స్‌దక్ (జెఎంఎం), తిరుమావళవన్ (వీసీకే), కె. ఫ్రాన్సిస్ జార్జ్ (కేరళ కాంగ్రెస్), దురై వైకో (ఎండిఎంకె), రాజారామ్ సింగ్ (సీపీఐ(ఎంఎల్)ఎల్) సంతకాలు చేశారు. అంతకుముందు ఢిల్లీలో ఇండియా బ్లాక్ పార్టీలు సమావేశం అయ్యాయి. కాంగ్రెస్, టీఎంసీ, ఆర్జేడీ, ఎస్పీ, సీపీఐ(ఎం), ఐయూఎంఎల్, కేరళ కాంగ్రెస్,

మిగతా 8లో..

### భూములకు భూధార్ నంబర్

# ఏకైక గుర్తింపు..

### రెవెన్యూ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

మనుషులకు ఆధార్ నంబర్ లాగ భూములకు భూధార్ నంబర్ ఏకైక గుర్తింపు అని రెవెన్యూ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం ఎర్రపాలెంలో జరిగిన భూభారతి సదస్సులో పాల్గొని ప్రసంగించారు. రైతుల భూ సమస్యలను గ్రామాల్లోనే పరిష్కరించేందుకు భూభారతి చట్టం-2025ను అమలు చేస్తున్నామన్నారు. ఈ భూధార్ నంబర్ ద్వారా భూమి యజమాని, సర్వే నంబర్, విస్తీర్ణం, స్వభావం వంటి వివరాలను సులభంగా, పారదర్శకంగా తెలుసుకోవచ్చని తెలిపారు.

బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో భూ రికార్డులు తారుమారు

గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో భూ రికార్డులను తారుమారు చేసి, రైతులకు ఇబ్బందులు కలిగించారని మంత్రి పొంగులేటి ఆరోపించారు. ఈ సమస్యలను అధిగమించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం భూభారతి కార్యక్రమం ద్వారా రెవెన్యూ సదస్సులను ప్రారంభించిందన్నారు. మంగళవారం ప్రారంభమైన రెవెన్యూ సదస్సులు ఈ నెల 20వ తేదీ వరకు జరుగుతాయని తెలిపారు. ఈ సదస్సుల్లో సాదాబైనామా, మ్యూటేషన్, సర్వే నంబర్ తప్పులు, వారసత్వ సమస్యలు, నిషేధిత భూముల సమస్యలను పరిష్కరిస్తామని చెప్పారు. ఖమ్మం జిల్లాలో బోనకల్లు, నేలకొండపల్లి వంటి మండలాల్లో ఇప్పటికే పైలట్ ప్రాజెక్టుగా రెవెన్యూ సదస్సులు నిర్వహించగా,



జూన్ 2 నుంచి రాష్ట్రవ్యాప్తంగా ఈ కార్యక్రమం విస్తరించారు. ఎర్రపాలెం సదస్సులో పాల్గొన్న మంత్రి పొంగులేటి భూధార్ వ్యవస్థ రైతులకు భూ రికార్డులను డిజిటలైజ్ చేసి, సమస్యలను త్వరగా పరిష్కరించేందుకు ఉపయోగపడుతుందని తెలిపారు. ఇది రెవెన్యూ వ్యవస్థలో సంస్కరణలకు నాందిగా నిలుస్తుందని పేర్కొన్నారు.

#### రాష్ట్ర వ్యాప్తంగా రెవెన్యూ సదస్సులు

రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభమైన రెవెన్యూ సదస్సులు ప్రారంభమయ్యాయని మంత్రి తెలిపారు. ఈ సదస్సుల్లో రైతులు తమ భూ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులను సమర్పించవచ్చని, అధికారులు ఫీల్డ్ ఎంక్వైరీ

మిగతా 8లో..

## నెరవేరిన 18 ఏళ్ల కల..

### ఈ సారి కప్పు ఆర్సీబీదే.. పంజాబ్‌పై గెలుపు

ఆర్సీబీ అభిమానుల 18 ఏళ్ల ఎదురుచూపులు ఫలించాయి. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఐపీఎల్ 2025) విజేతగా అవతరించింది. కింగ్ కోహ్లీ కల నెరవేరింది. తొలిసారి ఐపీఎల్ టైటిల్ సాధించింది. అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియంలో జరిగిన ఐపీఎల్ ఫైనల్ మ్యాచ్‌లో పంజాబ్ కింగ్స్‌పై 7 పరుగుల తేడాతో గెలుపొందింది. దీంతో బెంగళూరు అభిమానుల ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. బ్యాటర్లు, బౌలర్లు సమష్టిగా రాణించడంతో ఆర్సీబీ ట్రోఫీ దక్కించుకుంది. టాస్ గెలిచిన పంజాబ్ కింగ్స్ కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ బౌలింగ్ ఎంచుకున్నాడు. బ్యాటింగ్‌కు దిగిన ఆర్సీబీకి మంచి ఆరంభం దక్కలేదు. ఓపెనర్ ఫిల్ సాల్ట్ (16) త్వరగానే అవుటయ్యాడు. విరాట్ కోహ్లీ (43) మరోసారి కీలక ఇన్నింగ్స్ ఆడాడు. బ్యాటర్లు ఎవరూ అర్ధశతకం సాధించకపోయినప్పటికీ అందరూ తమ వంతు పరుగులు చేశారు. రజత్ పటీదార్ (26), జితేష్ శర్మ (24), మయాంగ్ అగర్వాల్ (24), లివింగ్‌స్టన్ (25) పరుగులు చేశారు. దీంతో రాయల్ ఛాలెంజర్స్ నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి 190 పరుగులు చేసింది. పంజాబ్ బౌలర్లలో అర్షదీప్, జేమిసన్ మూడేసి వికెట్లు తీశారు. 191 పరుగుల విజయ లక్ష్యంతో బరిలోకి దిగిన పంజాబ్‌కు మంచి ఆరంభం లభించింది. ప్రియాంశ్ ఆర్య (24), ప్రభ్‌సిమ్రన్ (25) తొలి వికెట్‌కు 43 పరుగులు జోడించారు. ఫస్ట్‌డౌన్‌లో వచ్చిన జాస్ ఇంగ్లిస్ (39) కూడా కీలక ఇన్నింగ్స్ ఆడాడు. వీరు ఆడుతున్నప్పుడు పంజాబ్ సునాయాసంగా గెలుస్తుందనిపించింది. అయితే వీరు అవుటై తర్వాత పరిస్థితి తారుమారైంది. శ్రేయస్ అయ్యర్ (1) విఫలమయ్యాడు. ఆ తర్వాత వచ్చిన బ్యాటర్లు వేగంగా పరుగులు చేయలేకపోయారు. దీంతో పంజాబ్ నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి 184 పరుగులు మాత్రమే చేయగలిగింది. ఆర్సీబీ బౌలర్లలో భువనేశ్వర్, కృనాల్ పాండ్యా రెండేసి వికెట్లు తీశారు.





## మిస్ వరల్డ్ పోటీల ఖర్చు రూ.30 కోట్లే

### రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు


టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

హైదరాబాద్‌లో జరిగిన మిస్ వరల్డ్ పోటీల నిర్వహణకు సుమారు రూ.30 కోట్ల ఖర్చు అయిందని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. దీనిలో స్పాన్సర్ల ద్వారానే రూ.21 కోట్లు వచ్చాయని, రాష్ట్ర ప్రభుత్వానికి అయిన ఖర్చు రూ.9 కోట్లు మాత్రమేనని స్పష్టం చేశారు. మరో 10 నుంచి 11 కోట్ల నిధులు మిగిలిన స్పాన్సర్ల నుంచి రావాల్సి ఉందని, ఇందుకు ఒప్పందాలు ఉన్నాయని అన్నారు. ఆ మొత్తం కూడా వస్తే రాష్ట్ర ప్రభుత్వాకి సున్నా ఖర్చు అవుతుందని చెప్పారు. ప్రభుత్వానికి పైసా ఖర్చు లేకుండా ప్రపంచం మొత్తాన్ని హైదరాబాద్ వచ్చేలా చేశామని వివరించారు. మిస్ వరల్డ్ పోటీల ద్వారా తెలంగాణ గొప్పతనాన్ని ప్రపంచానికి చాటి చెప్పామని అన్నారు. డా.బీఆర్.అంబేద్కర్ సచివాలయంలో రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తో కలిసి మంత్రి జూపల్లి మంగళవారం మీడియాతో మాట్లాడారు. హైదరాబాద్ వేదికగా తెలంగాణ పర్యాటక ప్రమోషన్, సంస్కృతి సంప్రదాయాలు ప్రతిబింభించడమే లక్ష్యంగా నిర్వహించిన మిస్ వరల్డ్ 2025 పోటీలు విజయవంతం అయ్యాయని చెప్పారు. ఈ ఈవెంట్‌ను అపూర్వ విజయంగా నిలిపిన ప్రతి ఒక్కరికీ పేరుపేరునా మంత్రి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. పర్యాటకం, హస్తకళలు, చేనేత ఉత్పత్తులకు మంచి ప్రమోషన్ వచ్చిందని, మన సంస్కృతి, సంప్రదాయాలు, ఆహారపు అలవాట్లను ప్రపంచానికి పరిచయం చేశామని చెప్పారు. ఆ వేడుకల నిర్వహణ, ఆతిధ్యం పట్ల కంటెస్టెంట్లు, మిస్ వరల్డ్ సంస్థ ప్రతినిధులు, మీడియా ప్రతినిధులు సైతం ఆనందం వ్యక్తం చేశారని చెప్పారు. ఈ పోటీల నిర్వహణపై రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రతిపక్షాలు అభినందించాల్సి పోయి విమర్శలు చేస్తున్నాయని మండిపడ్డారు. ఈ పోటీలపై కొందరు తప్పుడు ప్రచారం చేశారని, గొప్పగా కార్యక్రమం నిర్వహిస్తే పలుచన చేయాలని చూశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. విపక్షాల విమర్శలు చూసి నవ్వాలో ఏడవాలో అర్థం కావడం లేదన్నారు.

మిగతా 8లో..

## దేశంలో 4026కు చేరుకున్న కరోనా కేసులు

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :




దేశంలో కొవిడ్19 కేసులు చాప కింద నీరులా మెలిగా వ్యాపిస్తోంది. ఇప్పటికే 4000 మార్కును దాటేసింది. అత్యధిక కేసులు కేరళలో నమోదు కాగా, దాని తర్వాత స్థానాల్లో మహారాష్ట్ర, గుజరాత్, ఢిల్లీ ఉన్నాయంటూ కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ డేటాను మంగళవారం విడుదలచేసింది. గత 24 గంటల్లో ఐదు తాజా కొవిడ్ మరణాలు సంభవించగా, క్రియాశీలక కేసుల సంఖ్య 4026కు చేరుకుందని సమాచారం. దేశంలో జనవరి నుంచి ఇప్పటి వరకు 37 కొవిడ్ మరణాలు సంభవించాయి. ఇక మే 22 నాటికి 257 కొవిడ్ రోగులు ఉండగా, మే 31 నాటికి 3395కి, ప్రస్తుతం 4026కు కేసులు పెరిగాయి. గత 24 గంటల్లో చనిపోయిన ఐదుగురిలో కేరళ, తమిళనాడు, పశ్చిమబెంగాల్‌లో ఒక్కొక్కరి చొప్పున, మహారాష్ట్రలో ఇద్దరు ఉన్నారు. వ్యాధి సంక్రమణ తీవ్రతను గమనిస్తున్నట్లు అధికార వర్గాలు తెలిపాయి. పశ్చిమ, దక్షిణ ప్రాంతాలలో నమూనాల జన్యు శ్రేణిని పరిశీలించినప్పుడు, ప్రస్తుత కేసుల పెరుగుదలకు దారితీసిన వైవిధ్యాలు అంతగా తీవ్రమైనవి కావని, అవి ఓమిక్రాన్ ఉపవైవిధ్యాలు(సబ్ వేరియంట్స్)కు చెందనవి మాత్రమేనని ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్(ఐసిఎంఆర్) డైరెక్టర్ జనరల్ డాక్టర్ రాజీవ్ బెహ్లా సోమవారం తెలిపారు. మేము కనుగొన్న నాలుగు రకాలు ఓమిక్రాన్ ఎల్ఎఫ్.7, ఎక్స్ఎఫ్‌జి, జెన్.1, ఎన్‌బి 1.8.1 ఉపరకాలు(సబ్ వేరియంట్స్). మొదటి మూడు రకాల కేసులు పెద్ద సంఖ్యలో కనుగొనట్టు ఆయన వివరించారు. 'జాగురుకతతో ఉండండి, అంతేకాని ఆందోళన చెందాల్సిన పనిలేదు' అని డాక్టర్ బెహ్లా అన్నారు.

### ట్రంప్ ఫోన్ చేయగానే..

## మోడీ లొంగిపోయారు

### ప్రధానిపై రాహుల్ గాంధీ విమర్శలు



భోపాల్ : ఆపరేషన్ సిందూర్ సమయంలో అమెరికా అధ్యక్షులు ట్రంప్ ఫోన్ చేసి 'లొంగిపోండి' అనగానే, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ లొంగి పోయారని కాంగ్రెస్ నాయకులు రాహుల్ గాంధీ విమర్శించారు. భోపాల్‌లో మంగళవారం జరిగిన కాంగ్రెస్ సంగతన్ శ్రాజన్ అభియాన్ కార్యక్రమంలో రాహుల్ గాంధీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోడీ, బీజేపీ నాయకులపై వ్యంగ్య విమర్శలు చేశారు. అలాగే, సొంత పార్టీ నాయకుల తీరుపైనా ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని కొందరు కాంగ్రెస్ నాయకులు నిరాశలో ఉన్నారని, అర్థంలేని ప్రకటనలు చేస్తున్నా రని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీలోని 'కుంటి గుర్రాలు' త్వరలోనే పదవీ విరమణ చేస్తాయని హెచ్చరించారు. 'నాకు ప్రస్తుత బీజేపీ, ఆర్ఎస్ఎస్ నాయకుల గురించి బాగా తెలుసు. వారిపై కొంచెం ఒత్తిడి తెచ్చి, కొంచెం నెట్టండి. వారు భయంతో పారిపోతారు. ఉదాహరణకు ట్రంప్ ఒక్క ఫోన్ చేసి 'మోడీ జీ, మీరు ఏం చేస్తున్నారు?

మిగతా 8లో..

since: 2007
# టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
బుధవారం,
04-05-2025


## కార్యకర్తల కుటుంబాలకు అండగా జనసేన పార్టీ..

టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి




కూకట్ పల్లి లోని జనసేన పార్టీ కార్యాలయంలో తెలంగాణలో ప్రమాదవశాత్తు మరణించిన నిజామాబాద్ జిల్లా బాన్సువాడ నియోజకవర్గంకు చెందిన కేతావత్ హరి సింగ్ , మహబూబ్ నగర్ జిల్లా గద్వాల్ నియోజకవర్గానికి చెందిన బొప్పల జమున, నల్గొండ జిల్లా హుజూర్నగర్ నియోజకవర్గకు చెందిన కుర్ర సైదులు జనసైనికుల కుటుంబాలకు జనసేన అధినేత ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు జనసేన పార్టీ తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ నేమూరి శంకర్ గౌడ్ , ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్, కావ్య మండపాక, ఆర్కే సాగర్, చేతుల మీదుగా బాధిత కుటుంబానికి 5 లక్షల చొప్పున బీమా చెక్కులను అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా శంకర్ గౌడ్ మాట్లాడుతూ ప్రమాదవశాత్తు మరణించిన జన సైనికుల కుటుంబాలకు ఆసరా ఉండాలన్న ఆలోచనతో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ తీసుకువచ్చిన ఈ బీమా సౌకర్యం ఎంతోమంది జనసేనకుల కుటుంబాలకు భరోసాను కల్పిస్తుంది అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కొల్లా శంకర్, కలిగినేని ప్రసాద్ ,పులగం సుబ్బు , వెంకట్ దొరబాబు, అనిత గాలి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాప్రభుత్వంలో ఎంతటి వారైనా అవినీతి చేస్తే శిక్ష తప్పదు

### టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం

టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి

టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం ఒక ప్రకటలో మాట్లాడుతూ నీ బాపుకు నోటీసులు ఇస్తే నీకెందుకు అంత ఉలుకు, విచారణకి రమ్మంటే ఎందుకంత ఇంత గుబులు, వెళితే ఎక్కడ దొరికిపోతామో అని టెన్షన్ పట్టుకుందా ? తెలంగాణ ప్రజలు పది సంవత్సరాలు మీ డ్రామాలు, రాచరిక పోకడలు భరించారు మీకు గుణపాఠం చెప్పారు ఇకనైనా కవిత మీ డ్రామాలు బంద్ చేయాలి అని మళ్లి కొత్త డ్రామాలు తెరలేపొద్దని సత్యం శ్రీరంగం అన్నారు. మీ నాయనకు నోటీసులు ఇచ్చారని ఇందిరా పార్క్ దగ్గర ధర్నా చేస్తా అంటుంది, మీ హయాంలో మీ నాయన ధర్నా చౌక్ ఎత్తేసారు కదా, దేనికి ధర్నా చేస్తావు కొత్తగా అమరవీరులు గుర్తుకొస్తున్నారు, ధర్నా చౌక్ గుర్తు కోస్తున్నాయి, అనేక అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న మీ కుటుంబం, మీరు ధర్నా చౌక్ దగ్గర ధర్నా చేయాలంటే ఇప్పటి నుండి రోజు మార్చి రోజు చేయాల్సిందే ఇంకా నోటీసులు వస్తానే ఉంటాయి అంత అవినీతి చేసారన్నారు. నువ్వు మీ నాయనతో కొట్టాడు నీ రాజకీయం చేసుకో డబ్బుల కోసం, అధికారం కోసం, తెలంగాణ అమరవీరులను పావులుగా చేయొద్దు. మీనాయన మేధస్సు రంగరించి ప్రజా ప్రయోజనాల కోసం కట్టిన ప్రాజెక్ట్ అయితే కట్టిన మూడేళ్లకే ఎందుకు కుంగింది చెప్పాలి, మిషన్ కాకతీయ, ధరణిలో, మిషన్ భగీరథ, ప్రాజెక్ట్ కట్టడాల్లో, లిక్కర్ స్కాం ఎన్ని కోట్లు దోచుకున్నారో చెప్పాలి, అంతే కానీ కొత్తగా ధర్నా డ్రామాలు చేయొద్దు. మీ అవినీతి విషయం ప్రజలందరికి తెలుసు. మీకు అమరవీరుల ఉసురు మీకు తగిలిందన్నారు. ఈ నెల జూన్ 5 తేదీన ఈ తెలంగాణ రాష్ట్రంలో ప్రజాస్వామ్య చరిత్రలో తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావం తరువాత ఒకప్పటి ప్రతిపక్ష నాయకుడు, మన ప్రియతమా నేత ఈనాటి మన



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరోజు చెప్పింది జరుగుతుంది ఎంతటి అవినీతిపరుడైన సరే ఎక్కడ దాక్కున్నా సరే పిలిపించి న్యాస్థానం ముందు నిలబెడుతన్నాడు, రాష్ట్ర ముఖ్యమంత్రి అయినాసరే కమిషన్ ముందు, అమెరికా నుండి వస్తూ సిట్ ముందు ఫోన్ ట్యాపింగ్ నిందితుడు ప్రభాకర్ రావు హాజరుకాబోతున్నారు అని, కెసిఆర్ 5 తేదీన కాదు 11 తేదీన వస్తానని చెప్పారని అన్నారు, మీ నిజాయితీని నిరూపించుకోవడానికి మీకు ఒక మంచి అవకాశం వచ్చిందని అన్నారు. ఈ కాళేశ్వరం ప్రాజెక్టు స్కాములో పాలు పంచుకున్న ఈటెల రాజేందర్ , హరీష్ రావు మీ నిజాయితీ నిరూపించుకొనే అవకాశం దొరికిందన్నారు. అవినీతి చేసిన వాళ్ళని చట్టం ముందు నిలబెడుతా ప్రభాకర్ రావు మీరు ఏ దేశంలో దాక్కున్నా తెలంగాణకు పిలిపిస్తా చట్టం ముందు నిలబెట్టే బాధ్యత నాది అన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఏదో ఒక దగ్గర ముగింపు పలకాలి కొత్తగా రాష్ట్రం ఏర్పడితే ఇన్నిలక్షల కోట్ల అవినీతి జరిగి, ఫోన్ ట్యాపింగ్ చేసి అనేక కుటుంబాలలో చిచ్చు పెట్టి, బ్లాక్ మెయిల్ చేసి, ప్రతిపక్ష నాయకులకు నిద్రలేకుండా చేసి, వారు చేసే పనులను తెలుసుకోని రాజకీయంగా వాడుకున్న దుర్మార్గమైన చర్య ఈ తెలంగాణ రాష్ట్రంలో జరిగితే దేశం మొత్తం ఉలిక్కిపడింది అని అన్నారు. ముఖ్యంమత్రిగా ప్రభుత్వాధినేతగా వారిని చట్టం ముందు ఎవరైనా సమానులే చట్టం తనపని తాను చేసుకుపోతుంది అని మాజీ ముఖ్యమంత్రి అయిన, ఎంతటి ఆఫీసరులైన ఒక్కటే. ఈ ఇందిరమ్మ రాజ్యంలో రేవంత్ రెడ్డి నాయకత్వంలో జరుగుతుంది ఇది ప్రజాస్వామ్య వ్యవస్థలో శుభా పరిణామం అని అన్నారు. కల్వకుంట్ల కుటుంబంలో కలహాలు ముక్కలైన కారు పార్టీ కేటీఆర్, కవిత మధ్య కొట్లాట, తీర్చలేక తలపట్టుకున్నకేసీఆర్, భారత సమితి అందుకే ఫాంహౌస్కే పరిమితమైన దొర. ఇంటినే సక్కదిద్దనోడు రాష్ట్రాన్ని మళ్ళీ ఏలుతాడంట ! ఇప్పుడు వెనకడుగు వేస్తే ఇలాంటి అవకాశం రాకపోవచ్చని కవిత ఆలోచన గా కనిపిస్తుంది అని అన్నారు. వత్తిడులకు లొంగిపోతే భవిషత్ లో పార్టీ లో తనకు స్థానం ఉండదని కవిత భయం. బీఆర్ఎస్ వీక్ అయితే బీజేపీ లబ్ధి పొందుతుందని.. తెలంగాణ రాక ముందు వసూళ్ల కోసం వాడుకున్న సంస్థ జాగృతి అని తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. తెలంగాణ వచ్చాక రైతులకు సహాయం చేస్తామని అన్నారని.. కవిత ఇప్పటిదాకా బీసీ, ఎస్సీలకు నయాపైసా సహాయం చేయలేదని.. స్వార్థ రాజకీయాల కోసమే బిసి నినాదం ఎత్తుకుందన్నారు. బీసీల కోసం మాట్లాడుతున్న కవిత జాగృతిని బీసీల చేతిలో పెట్టలేదని ప్రశ్నించారు. కవిత చేయని దందా, స్కాం లేదని విమర్శించారు. బతుకమ్మ పేరుతో కవిత బతుకనేర్చిందని.. కేసుల నుండి బయట పడాలంటే కవితకి బీజేపీ సహకారం అవసరం ఉందన్నారు.

## మున్నూరు కాపు జర్నలిస్ట్ ఫోరం, పటేల్ యూత్ ఫోర్స్ ఆధ్వర్యంలో

## పటేల్ గెజిట్ కోసం బీసీ చైర్మన్‌కు వినతి..

### స్టేట్ కో ఆర్డినేటర్ దాదె వెంకట్



టైమ్స్ ఆఫ్ వార్త –కూకట్ పల్లి

తెలంగాణ రాష్ట్రంలో అధిక జనాభా గల మున్నూరు కాపులకు పేరుకుచివర పటేల్ గెజిట్ కోసం మున్నూరుకాపు జర్నలిస్ట్ ఫోరం అధ్యక్షులు కొత్త లక్ష్మణ్ పటేల్ ఆదేశాల మేరకు స్టేట్ కో ఆర్డినేటర్ దాదె వెంకట్ ఆధ్వర్యంలో బీసీ కమిషన్ చైర్మన్ గోపిశెట్టి నిరంజన్ కు మంగళవారం ఆయన కార్యాలయంలో వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా జర్నలిస్ట్ ఫోరం సభ్యులు మాట్లాడుతూ తెలంగాణలోని అన్ని జిల్లాల్లో అత్యధిక సంఖ్య గల మున్నూరు కాపులకు పేరుకు చివరన ఒక గుర్తింపు ఉండాలని పటేల్ గెజిట్ మంజూరుతో మున్నూరుకాపుల హక్కులకు చట్టబద్ధ గుర్తింపు లభించడంతో పాటు, రక్షణకు న్యాయమూర్తుల ముందు, ప్రభుత్వ వ్యవస్థల ముందు బలమైన ఆధారంగా నిలుస్తుందని తెలిపారు. ఇది మాకు చారిత్రాత్మకమైన విజయంగా నిలుస్తుందని తెలిపారు. పటేల్ గెజిట్‌ను త్వరితగతిన మంజూరు చేయాలని కోరుతూ బీసీ చైర్మన్ గోపిశెట్టి నిరంజన్ ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ నేపథ్యంలో బీసీ చైర్మన్ సానుకూలంగా స్పందించారని తెలిపారు. పటేల్ యూత్ ఫోర్స్ ఏర్పడి గత రెండు సంవత్సరాలుగా పటేల్ గెజిట్, అన్ని జిల్లాల్లో బాలబాలికల హాస్టల్ అనే నినాదంతో అనేక కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. ఈ వినతి పత్రం ద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి కార్యచరణ రూపొందించి గేజిట్ జారీ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా ఉపాధ్యక్షులు ఇప్ప రాకేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు కుల్ల రాజు, పగడాల వెంకటేష్, పటేల్ యూత్ ఫోర్స్ కో ఆర్డినేటర్ లు జిల్ల అక్షయ్, తూము భరత్, ఉప్పు సిద్ధార్ద్, మద్దికుంట వరదేశ్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జెఎన్‌టియూహెచ్ 13వ స్నాతకోత్సవం..

### తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జెఎన్ టియూహెచ్ చాన్సలర్ జిష్ణు దేవ్ వర్మ..

టైమ్స్ ఆఫ్ వార్త – కూకట్ పల్లి




జవహర్‌లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ, హైదరాబాద్ (జె ఎన్ టి యూ హెచ్) 13వ స్నాతకోత్సవం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర గవర్నర్, విశ్వవిద్యాలయ చాన్సలర్ జిష్ణు దేవ్ వర్మ ప్రధాన అతిథిగా హాజరై సభను ఉద్దేశించి ప్రసంగించారు. విద్యార్థులు, అధ్యాపకులు, అధికారులు, సిబ్బంది అందరినీ అభినందిస్తూ, యూనివర్సిటీ సగటు శతాబ్దం (50 ఏళ్ళు) పూర్తి చేసుకున్న సందర్భంగా ఆయన హర్షం వ్యక్తం చేశారు. 2023-2024 విద్యా సంవత్సరానికి గాను మొత్తం 91,840 డిగ్రీలు ప్రదానం చేయబడ్డాయి. వీటిలో అండర్‌గ్రాడ్యుయేట్, పోస్ట్‌గ్రాడ్యుయేట్, డాక్టర్ ఆఫ్ ఫార్మసీ, డాక్టరేట్ ప్రోగ్రాములు ఉన్నాయి. పతాక విజేతలకు అభినందనలు తెలుపుతూ, ఈ విజయాలలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, కుటుంబ సభ్యుల మద్దతు అమోఘమని పేర్కొన్నారు. జాతీయ విద్యా విధానం (నీప్) అమలులో విశ్వవిద్యాలయం అగ్రగామిగా నిలుస్తున్నదని, నూతన కోర్సులు, డిజిటల్ ఆధారిత, అభ్యాసకేంద్రిత మోడళ్లను ప్రవేశపెట్టి విద్యా రంగంలో ఉన్నత ప్రమాణాలు ఏర్పరుస్తున్నదని గవర్నర్ కొనియాడారు. ఈ సందర్భంగా రూ. 498 కోట్ల పరిశోధన నిధులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఏజెన్సీల నుండి పొందినట్లు తెలిపారు. అంతర్జాతీయ ప్రమాణాల అనుసరణలో భాగంగా 25 దేశాల నుండి 237 విదేశీ విద్యార్థులు జె ఎన్ టి యూ లో చేరడం, విశ్వవిద్యాలయ వైవిధ్యాన్ని, గ్లోబల్ గుర్తింపును చాటుతోందని వివరించారు. "జ్ఞానాన్ని సంపాదించడమే కాదు, దాన్ని సమాజానికి ఉపయోగపడే విధంగా వినియోగించడమే నిజమైన విద్య" అని ఆయన పేర్కొన్నారు. సాంకేతిక పరిజ్ఞానం వేగంగా మారుతున్న ఈ యుగంలో, విద్యార్థులు సృజనాత్మకత, నైతికత, మానవీయ విలువలతో ముందుకు సాగాలని సూచించారు. స్వావలంబన భారత్ దిశగా యువత ముందుండి నడిపించాలన్నారు. శాస్త్రీయ పరిశోధన, ఆవిష్కరణలు, సమాజసేవలలో విశ్వవిద్యాలయం అగ్రస్థానంలో నిలవాలని ఆకాంక్షిస్తూ, అన్ని విభాగాల కృషిని అభినందించారు.

## వెబ్ సిరీస్ తొలిరోజు షూటింగ్ ప్రారంభం

### వెబ్ సిరీస్ ముహూర్తం షాట్ ను కెమెరా స్విచ్ ఆన్ చేసి ప్రారంభించిన కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్



టైమ్స్ ఆఫ్ వార్త – కూకట్ పల్లి


కృష్ణ ప్రసాద్ ప్రొడక్షన్ లో చిత్తజల్లు ప్రసాద్ దర్శకత్వం వహిస్తున్న నూతన వెబ్ సిరీస్ ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ధరణి నగర్ లో గల కనకదుర్గమ్మ టెంపుల్ లో తొలిరోజు షూటింగ్ ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ ముహూర్తం షాట్ కు కెమెరా స్విచ్ ఆన్ చేసి, వెబ్ సిరీస్ షూటింగ్ ను ప్రారంభించి, యూనిట్ సభ్యులకు శుభాకాంక్షలు తెలియచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్. సమ్మారెడ్డి. శివరాజ్ గౌడ్. మోజెస్, సత్యనారాయణ, ప్రసాద్, ఫారూఖ్, ఖలీమ్, రాజుగౌడ్ వెబ్ సిరీస్ యూనిట్ సభ్యులు హీరో పరమేష్. హీరోయిన్ వర్షిక. కో డైరెక్టర్ మురళీకృష్ణ దేవకి తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు మేలు చేసేందుకే నాణ్యమైన విత్తనాలు పంపిణీ

### జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం నుంచి రైతులకు విత్తనాలు పంపిణీ

### వ్యవసాయ కళాశాల సైంటిస్ట్ డాక్టర్ మధుసూదన్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త – చంద్రుగొండ



రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించడమే లక్ష్యంగా ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం ద్వారా రైతులకు నాణ్యమైన విత్తనాలు అందజేయడం జరుగుతుందని కళాశాల ప్రొఫెసర్ డాక్టర్ మధుసూదన్ రెడ్డి అన్నారు. మంగళవారం చంద్రుగొండ రైతువేదిక నందు నిర్వహించిన రైతు నేస్తం కార్యక్రమంలో భాగంగా చంద్రుగొండ మండల పరిధిలో ఉన్న పది రెవెన్యూ గ్రామపంచాయతీలలో ఉన్న ఒక్కొక్క రైతుకు నాణ్యమైన సన్న రకం వరి, పెసర, మినుములు, ప్రొఫెసర్ మధుసూదన్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం రైతులే స్వయంగా నాణ్యమైన విత్తనాలు ఉత్పత్తి చేయాలనే లక్ష్యంతో ప్రొఫెసర్ జయశంకర్ విశ్వవిద్యాలయం నుండి సీడ్స్ ప్యాకెట్లు రైతులకు ఇవ్వటం జరుగుతుందన్నారు. రెవెన్యూ గ్రామపంచాయతీలో ఒక రైతుకు ఈ విత్తనాలను అందించడం ద్వారా ఆ రైతు ఆ సీడును ఉత్పత్తి చేసి మరికొంతమంది రైతులకు సీడ్ ఇవ్వడం ద్వారా ఇలా ఒకరికొకరు నాణ్యమైన సీడును పొంది అధిక లాభాలు పొందుతారనే లక్ష్యంతో ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రవేశం పెట్టడం జరిగిందన్నారు. దీని ద్వారా రైతులు విత్తనాల విషయంలో నకిలీకి గురి కాకుండా నాణ్యమైన విత్తనాలు లభిస్తాయన్నారు. అలాగే రైతులు కూడా డీలర్ల వద్ద విత్తనాలు కొనుగోలు చేసే సమయంలో నాణ్యమైన విత్తనాలు కొనుగోలు చేసి వాటికి కావాల్సిన బిల్లులను తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అశ్వరావుపేట డివిజన్ సహాయక వ్యవసాయ సంచాలకులు పి రవికుమార్, వ్యవసాయ విస్తరణ శాఖ అధికారులు ఏఈఓ లు పి శ్రీనివాసరావు, కే సాయిభాను, డి అరుణ, రైతులు పాల్గొన్నారు.

## సీఎం పర్యటనకు ఏర్పాట్లు చేయాలి

టైమ్స్ ఆఫ్ వార్త – హైదరాబాద్ :

జిల్లాలో ఈ నెల 6న పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసేందుకు సీఎం రేవంత్‌రెడ్డి రానుండడంతో అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని కలెక్టర్ ఎం.హనుమంతరావు ఆదేశించారు. ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో కలెక్టరేట్‌లో పలు శాఖల జిల్లా అధికారులతో మంగళవారం ఆయన సమీక్ష నిర్వహించారు. ముఖ్యమంత్రి పర్యటన ఈ నెల 6న ఉంటుందని అన్నిశాఖల అధికారులు పరస్పర సహకారంతో ఏర్పాట్లు పూర్తిచేయాలన్నారు. శాంతిభద్రతలకు విఘాతం లేకుండా పోలీస్, అగ్నిమాపక శాఖ వైద్య ఆరోగ్యశాఖలు అప్రత్తంగా ఉండాలన్నారు. రోడ్ల మరమ్మతులు, శానిటేషన్ పనులపై దృష్టి సారించి పూర్తి చేయాలని ఆదేశించారు. సమీక్షలో అదనపు కలెక్టర్(రెవెన్యూ) జీ.వీరారెడ్డి, జడ్పీ సీఈవో ఎన్.శోభారాణి, డీఆర్డీవో టీ. నాగిరెడ్డి, ఏవో జగన్మోహన్ ప్రసాద్ పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య : ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని కలెక్టర్ ఎం. హనుమంతరావు అన్నారు. టీఎస్ యూటీఎఫ్ ప్రచార వాహనాన్ని డీఈవో కే. సత్యనారాయణతో కలిసి కలెక్టరేట్ ఆవరణలో ఆయన జెండా ఊపి ప్రారంభించి మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్నత విద్యార్హతలు, వృత్తి నిబద్ధత కలిగిన ఉపాధ్యాయుల కృషికి ఇటీవల పదో తరగతి పరీక్షల్లో ఉన్నత ఫలితాలే నిదర్శనమన్నారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన 67 మంది విద్యార్థులకు 67 సైకిళ్లను అందజేశామని, వచ్చే ఏడాది 200 సైకిళ్లను ఉచితంగా అందజేసేలా ప్రయత్నం చేస్తామన్నారు. రాష్ట్రంలో 7వ స్థానంలో నిలిచిన జిల్లా, ఈ ఏడాది మరింత ముందువరుసలో నిలిచేలా చూడాలన్నారు.

## బస్ సర్వీస్ ప్రారంభం

టైమ్స్ అఫ్ వార్త – చింతకాని

రాష్ట్రఉపముఖ్యమంత్రివర్యులు ఆర్థిక విద్యుత్ ప్రణాళిక శాఖ మాత్యులు ఆదేశాల మేరకు మండల కేంద్రమైన చింతకాని నుండి ఖమ్మం కు బస్సు సౌకర్యాన్ని ఆర్టీసీ డిఎం దినేష్ ,మండల తాసిల్దార్ కూరపాటి అనంతరాజు, చింతకాని ఎస్ఐ ఎస్.కె నాగుల మీరా ప్రారంభించినారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు అంబటి వెంకటేశ్వరరావు ,గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు ఎండి మసీద్, మార్కెట్ కమిటీ మాజీ ఉపాధ్యక్షులు మడిపల్లి భాస్కరరావు, ఆత్మ కమిటీ డైరెక్టర్ కొప్పుల గోవిందరావు, కాంగ్రెస్ నాయకులు బందెల నాగార్జున్.కన్నెబోయిన గోపి , దేవాలయం కమిటీ చైర్మన్ ఎడ్లపల్లి శ్రీనివాసరావు, మండల కాంగ్రెస్ నాయకులు ఓర్సు వీరభద్రం, ఎస్కే కాసిం, సిపిఐ నాయకులు జమ్మల జితేందర్ రెడ్డి, మండల సిపిఐ కార్యదర్శి పి మల్లికార్జున రావు, యూత్ కాంగ్రెస్ నాయకులు ఆర్కే ,బండి సైజేశ్వరరావు, ఆలస్యం శంకరరావు, పాపినేని అవినాష్. నాగరాజు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చింతకాని మండల ప్రజలు ఉపముఖ్యమంత్రి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.



## నాణ్యమైన విత్తనం రైతన్నకు నేస్తం



టైమ్స్ అఫ్ వార్త – చింతకాని

చింతకాని రైతు వేదిక నందు నాణ్యమైన విత్తనం రైతన్నకు నేస్తం కార్యక్రమంలో భాగంగా ఆత్మ ప్రాజెక్ట్ డైరెక్టర్ మరియు రైతు శిక్షణా కేంద్రం జాయింట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ కే అభిమన్యుడు రైతు శిక్షణ కేంద్రం సహాయ వ్యవసాయ సంఘాలకు ఎం సతీష్ రైతు శిక్షణ కేంద్రం వ్యవసాయ అధికారి ఇంటూరి భాస్కరరావు మరియు కృషి విజ్ఞాన కేంద్రం కొత్తగూడెం శాస్త్రవేత్తలు నవీన్ కుమార్ పాల్గొని ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం ద్వారా విత్తనాలను ప్రతి గ్రామానికి ముగ్గురు చొప్పున వరి పెసర విత్తనాలను రైతులకు అందజేయడం జరిగింది. దీని ద్వారా రైతులు నాణ్యమైన విత్తనం అధిక దిగుబడిని సాధించవచ్చునని వివరించడం జరిగింది. రైతులకు వ్యవసాయంలో మెలుకువలు మరియు విత్తన జాగ్రత్తల గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఎస్ మానస , వ్యవసాయ విస్తనాధికారులు ఆయేషా, రాము, తేజ, తాహీయా, కార్తీక్, కళ్యాణి మరియు వివిధ గ్రామాల రైతులు పాల్గొనడం జరిగింది.

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
బుధవారం,
04-05-2025


## భూ సమస్యల పరిష్కారం కొరకే రెవిన్యూ సదస్సులు

**- తహశీల్దార్ బి సంధ్యారాణి**

టైమ్స్ ఆఫ్ వార్త చంద్రుగొండ



భూ సమస్యలను గ్రామస్థాయిలోనే పరిష్కరించాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు రెవెన్యూ సదస్సులు ఏర్పాటు చేయడం జరిగిందని తహశీల్దార్ బి సంధ్యారాణి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని గానుగుపాడు, దామరచర్ల, గ్రామ పంచాయతీల్లో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు గ్రామపంచాయతీలో ఉన్న రైతులు భారీగా వచ్చి తమ భూ సమస్యలను తహశీల్దార్ కు వినతి పత్రం రూపంలో ఇచ్చి విన్నవించుకున్నారు. రైతుల నుంచి వచ్చిన దరఖాస్తులను నేరుగా స్వీకరించి సమస్యలను పరిష్కరిస్తామన్నారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... రెవెన్యూ సేవలను సులభతరం చేయడంతో పాటు గతంలో ఉన్న ధరణి చట్టం స్థానంలో భూ భారతి - 2025 చట్టాన్ని తీసుకురావడం జరిగిందన్నారు. ఈ చట్టం ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా పైలట్ ప్రాజెక్టు కింద జిల్లాకో మండలాన్ని ఎంపిక చేసి అవగాహన సదస్సులు నిర్వహించడం జరిగిందన్నారు. తాజాగా ప్రభుత్వం ఆదేశాలతో ఇవాల్టి నుంచి మండలంలో ఉన్న 14 గ్రామపంచాయతీలో ఈనెల 11వ తేదీ వరకు రెవిన్యూ సదస్సులు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ కార్యాలయం సిబ్బంది, రైతులు, పాల్గొన్నారు.

# అంబేద్కరుడికి అంబరాన్ని అంటిన సంబరాలు

**ఎంపీ వద్దిరాజు స్వగ్రామం ఇనుగుర్తిలో రాజ్యాంగ నిర్మాత,భారతరత్న అంబేద్కర్ విగ్రహావిష్కరణ**

**అతిథులుగా విచ్చేసిన అతిరథ మహా రాజకీయ యోధులు**

**విగ్రహ దాత రవిచంద్ర బ్రదర్స్కు జేజేలు పలికిన అంబేద్కర్ అభిమాన వాదులు**

టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి



నాయకులు రాజకీయాలకు అతీతంగా గ్రామాభివృద్ధి,ప్రజా సంక్షేమానికి ప్రాధాన్యతనివ్వాల్సిన అవసరం ఎంతైనా ఉందని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర చెప్పారు. ఎన్నికల వరకు మాత్రమే రాజకీయాలను పరిమితం చేసి,ఆ తర్వాత సమయానంతా గ్రామాల సర్వతోముఖాభివృద్ధికి,అన్ని వర్గాల సంక్షేమానికి కేటాయిస్తూ ముందుకు సాగాల్సిన అవసరం ఉందన్నారు.ఎంపీ రవిచంద్ర స్వగ్రామం మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తి మండల కేంద్రంలో మంగళవారం రాజ్యాంగ నిర్మాత,భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ జరిగింది.ఇనుగుర్తి,దాని పరిసర గ్రామాలకు చెందిన వేలాదిమంది హర్షధ్వానాలు,జైభీమ్ నినాదాల మధ్య ఎంపీ రవిచంద్ర తన పెద్దన్న వద్దిరాజు కిషన్,ప్రభుత్వ ముఖ్య సలహాదారు వేం నరేందర్ రెడ్డి,లోకసభ సభ్యులు బలరాం నాయక్,ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్ రావు,ఎమ్మెల్యేలు మురళీనాయక్, డాక్టర్ రాంచంద్రనాయక్, బీఆర్ఎస్ నాయకులు, ఐపీఎస్ మాజీ అధికారి డాక్టర్ ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్, మాజీ ఎంపీ మాలోతు కవిత, ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్రావు, మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ తదితర ప్రముఖులతో కలిసి అంబేద్కర్ కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించారు.ఆ తర్వాత జరిగిన సభకు హాజరైన అతిథులపై గ్రామస్తులు, బాలబాలికలు పూలు జల్లుతూ ఘన స్వాగతం పలికారు.అతిథులకు ఎంపీ రవిచంద్ర తమ్ముడు వెంకటేశ్వర్లు పుష్పగుచ్ఛాలిచ్చి స్వాగతించారు.ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర మాట్లాడుతూ, మహనీయులు అంబేద్కర్ కేవలం ఒక వర్గానికి చెందిన వారు మాత్రమే కాదని, దేశానికి గొప్ప రాజ్యాంగాన్ని అందించిన ఆయన అందరివారని స్పష్టం చేశారు.అంబేద్కర్ లేని రాజ్యాంగాన్ని మనం ఊహించలేమని, ఎస్సీ, ఎస్టీ, బీసీ,మైనారిటీలతో పాటు అన్ని వర్గాల ప్రజల సంక్షేమాన్ని,అభ్యున్నతిని ఆకాంక్షించిన గొప్ప సామాజిక విప్లవకారులని కొనియాడారు.అంబేద్కర్ రాసిన రాజ్యాంగం వల్లనే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు జరిగిందని, ఎస్సీ,ఎస్టీలకు రాజకీయ, విద్యా, ఉద్యోగ రంగాలలో రిజర్వేషన్స్ అమలవుతున్నాయని ఎంపీ రవిచంద్ర వివరించారు.దేశానికి గొప్ప రాజ్యాంగాన్ని అందించి కోట్లాది మంది జీవితాలలో వెలుగులు ప్రసరింపజేసిన ఆ మహనీయుని విగ్రహాన్ని మనమిప్పుడు ఆవిష్కరించుకోవడం ఆనందదాయకం అన్నారు.తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ తనను రెండు మార్లు పెద్దల సభ రాజ్యసభకు పంపారని,ఆయన్ను ఒప్పించి ఇనుగుర్తికి మండల కేంద్రాన్ని తీసుకొచ్చానని ఎంపీ రవిచంద్ర చెప్పారు.ఇంతకుముందు ఇది కేసముద్రం మండలంలో ఉండేదని, ఇప్పుడు ఈ రెండింటిని అభివృద్ధి చేసుకోవలసిన బాధ్యత తనతో పాటు ఈ వేదికపై ఆసీనులైన నాయకులం దరిపై ఉందన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి,ప్రభుత్వానికి ముఖ్య సలహాదారుగా ఉన్న వేం నరేందర్ రెడ్డి మహబూబాబాద్ జిల్లా అభివృద్ధికి విశేష కృషి సల్పుతున్నారని,కొత్తగా ఏర్పాటైన ఇనుగుర్తిపై కూడా ప్రత్యేక దృష్టి సారించాల్సిందిగా కోరుతున్నానన్నారు.మాజీ ప్రధాని పి.వి.నర్సింహారావు బాల్యంలో ఇనుగుర్తిలోనే చదువుకున్నారని, 1921లో మొట్టమొదటి తెలుగు పత్రిక కూడా ఇక్కడ నుంచే వచ్చిందని, ఈ గ్రామం వాలీబాల్ ఆటకు పేరుగాంచిన విషయం అందరికి తెలిసిందేనని ఎంపీ వద్దిరాజు పేర్కొన్నారు.ఇంతటి చరిత్ర ఉన్న, ప్రాధాన్యత కలిగిన ఇనుగుర్తిని రాజకీయాలకు అతీతంగా మరింత అభివృద్ధి చేసుకుంటూ ముందుకు సాగుదామన్నారు.పెట్రోలియం,సహజ వాయువు పార్లమెంటరీ స్థాయి సంఘం సభ్యుడిగా వివిధ చమురు సంస్థల నుంచి నిధులు తీసుకువచ్చి ఇనుగుర్తి ప్రాథమిక,ఉన్నత పాఠశాల శాలలకు అధునాతన భవనాలను నిర్మించే ప్రయత్నాలు చేస్తుంటే జిల్లా కలెక్టర్ సహకరించడం లేదని ఎంపీ రవిచంద్ర ఆవేదన వ్యక్తంచేశారు.ఇందుకు సంపూర్ణ సహకారం అందించాలంటూ కలెక్టర్ కు తగు ఆదేశాలివ్వాల్సిందిగా నరేందర్ రెడ్డిని ఎంపీ రవిచంద్ర కోరారు.అదేవిధంగా తహశీల్దార్,ఏంపీడీవో, పోలీస్ స్టేషన్, ఇండోర్ స్టేడియం నిర్మాణాలకు, జూనియర్,డిగ్రీ కళాశాలల ఏర్పాటుకు చేయూతనివ్వాల్సిందిగా నరేందర్ రెడ్డికి ఎంపీ వద్దిరాజు విజ్ఞప్తి చేశారు.ఇనుగుర్తిలో వ్యవసాయ కళాశాల ఏర్పాటుకు తాను ప్రయత్నం చేశానని, ఇందుకోసం అవసరమైన ఐదెకరాలు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నానని ఎంపీ రవిచంద్ర పునరుద్ఘాటించారు.ఈ చుట్టుప్రక్కల గ్రామాలలో అంబేద్కర్ విగ్రహాల ఏర్పాటుకు తప్పకుండా సహకరిస్తానని ఎంపీ వద్దిరాజు హామీనిచ్చారు.ఈ సందర్భంగా అతిథులను ఎంపీ రవిచంద్ర శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో కేసముద్రం మార్కెట్ కమిటీ ఛైర్మన్ గంటా సంజీవరెడ్డి, సింగిల్ విండో ఛైర్మన్ మర్రి రంగారావు,మాల మహానాడు అధ్యక్షుడు లింగాల రవికుమార్, ఇనుగుర్తి మాజీ సర్పంచ్ రాంమూర్తి,పిల్లి సుధాకర్, సావిత్రమ్మ , సునీత,నాగరాజు,ఎల్లయ్య,వెంకన్న, బాబూరావు తదితరులు పాల్గొన్నారు.ఇనుగుర్తిలో అంబేద్కర్ కాంస్య విగ్రహం ఏర్పాటుకు ఎంపీ వద్దిరాజు తన సోదరులు కిషన్, దేవేందర్, వెంకటేశ్వర్లతో కలిసి చేయూతనందించారు.

## అర్హత కలిగిన వారందరికీ ప్రభుత్వ పథకాలు

**జిల్లా రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షులు అంకిరెడ్డి కృష్ణారెడ్డి**

**ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలు పంపిణీ**

టైమ్స్ ఆఫ్ వార్త - చంద్రుగొండ



అర్హత కలిగిన వారందరికీ ప్రభుత్వ పథకాలు అందజేస్తామని జిల్లా రైతు సమన్వ సమితి మాజీ అధ్యక్షులు మాజీ జడ్పిటిసి అంకిరెడ్డి కృష్ణారెడ్డి అన్నారు. మంగళవారం చంద్రుగొండ గ్రామపంచాయతీలో మంజూరైన 128 ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు, పంచాయతీ కార్యదర్శి తో కలిసి లబ్ధిదారులకు మంజూరు పత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదలకు మంజూరు చేస్తున్న పథకాలు ప్రతి పేదింటికి అందజేస్తామన్నారు. ఇందిరమ్మ ఇళ్ల జాబితాలో మొదటి విడతలో పేర్లు రానివారు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ఇంకా రెండు, మూడు, విడతలు ఉన్నాయని అందులో అర్హత కలిగిన వారందరికీ ఇండ్లు మంజూరు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి జి రాజేందర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తుమ్మలపల్లి సురేష్, ఇంద్రమ్మ కమిటీ సభ్యులు చాపలమడుగు మనోహర్, బడుగు శంకర్, కడియాల పుల్లయ్య, బుంగ శ్రీను, మండల మైనార్టీ నాయకులు ఎస్.కె ఇమ్రాన్, వసీం, బడుగు కృష్ణవేణి, మండల యువజన అధ్యక్షుడు చిన్నంశెట్టి మహేష్, నున్న వెంకటేశ్వర్లు, మెకానిక్ చారి, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు పాల్గొన్నారు.

## చిన్నగూడూరు కేజిబివి విద్యార్థులకు ఉత్తమ ప్రతిభ అవార్డు..

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి టైమ్స్ ఆఫ్ వార్త



మహబూబాబాద్ జిల్లాలోని కేజి బివి పాఠశాలలో పదవ తరగతి లో ఉత్తమ ప్రతిభ గనపరిచిన చిన్నగూడూరు కే జి బి వి విద్యార్థినిలు దేవి ప్రియ, సమత, రశ్మిత లను తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని ప్రభుత్వ విప్ జాటోత్ రామచంద్రనాయక్, జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, ఎస్పీ సన్మానించారు. ఈ సందర్భంగా జి పి సి ఓ విజయ కుమారి, ఎస్ ఓ లలిత ప్రతిభ కనబరిచిన విద్యార్థినిలను అభినందించారు.

## తాటిచెట్టు పైనుండి జారీపడిన గీతకార్మికుడు

టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి (పోతరాజు వెంకన్న)

తుంగతుర్తి మండలం గానుగుబండ గ్రామానికిచెందిన గీతకార్మికుడు పంజాల సోమయ్య నిన్న సాయంత్రం తాటిచెట్టు ఎక్కి కల్లు గిస్తుండగా ప్రమాద వశాత్తు తాటిచెట్టు పైనుండి జారిపడడం తో నడుము వెన్ను పూస. చేతులు విరగడంతో ఆపస్మారక స్థితి లో హైదరాబాద్ నిమ్స్ హాస్పిటల్ కు తరలించడం జరిగిందని కుటుంబ సభ్యులద్వారా తెలిసింది. ప్రస్తుతం నిమ్స్ హాస్పిటల్ లో వైద్యుల పర్యవేక్షణ లో చికిత్స పొందుతూన్నారని తెలిపారు.



## ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి..!

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి - టైమ్స్ ఆఫ్ వార్త

ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కార్యదర్శి సోమవారపు వీరస్వామి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నర్సింహులపేట మండలకమిటీ సమావేశంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం సమా వేశంలో మండలఅధ్యక్షులు భాను లాల్య అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం రాష్ట్ర కార్యదర్శి సోమవారపు వీరస్వామి మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం ను 7 సంవత్సరాల క్రితం ఏర్పాటు చేశామన్నారు. తెలంగాణ ఉద్యమ కారుల ఆత్మ గౌరవం సంక్షేమం కోసం ఏర్పడిందన్నారు. 33 జిల్లాలలో అనేక కార్ర్యమాలు నిర్వహించమన్నారు. ఉద్యమ కారులనుగౌరవించుకుందామన్నారు. రాష్ట్రంలో అనేక కార్ర్యమాన్ని తీసుకొని 33 జిల్లాల తెలంగాణ ఉద్యమ కారుల ను గౌరవించటం హైదరాబాదులో వేలాది మందితో సదస్సు నిర్వహించటం జరిగిందన్నారు. 33 జిల్లాల్లో వేలాది మంది ఉద్యమకారుల వందకాల సేకరణ నిర్వ హించామ న్నారు. ప్రతి మండలంలో సభ్యత్వ నమోదు కార్యక్రమంనిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారులు ఖాజామియా,సమ్మెట సమ్మయ్య, దూరు శ్రీపాల్, నీలం అంభరీష, ఓర్సు సోమయ్య, జట్టిబిక్షం, సిర్రఉపెందర్, జంపాలలెనిన్, భాను రమేష్,కోట వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.



## సబండవర్గాల ఆశాజ్యోతి

## సందెల సుధాకర్‌కు దళిత రత్న అవార్డు

**అవార్డు దళితులను సంఘటితం చేసేందుకు బాధ్యతను పెంచింది**

టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి



తెలంగాణ సాయుధ పోరాట యోధుడు, స్వతంత్ర సమరయోధుడు రావి నారాయణరెడ్డి గ్రామానికి చెందిన సందెల సుధాకర్ కు తెలంగాణ రాష్ట్ర బాబు జగ్జీవన్ రామ్, అంబేద్కర్ ఉత్సవాల కమిటీ చైర్మన్ ఇటికే రాజు మాదిగ చేతుల మీదుగా మాజీ మంత్రివర్యులు మోత్కుపల్లి నర్సింహులు సమక్షంలో బి ఆర్ 134 జయంతి ఉత్సవాల పురస్కరించుకొని దళిత రత్న అవార్డును మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన టైమ్స్ ఆఫ్ వార్తతో మాట్లాడుతూ రాష్ట్రాల్లోని దళితుల హక్కుల సాధన కోసం,వారి అభ్యున్నతి కోసం అహర్నిశలు కృషి చేయడమే గాక దళితులను సంఘటితం చేసేందుకు అలుపెరుగని పోరాటం చేస్తానన్నారు. అందుకున్న ఈ అవార్డుతో తనకు బాధ్యత పెంచిందని తెలిపారు. దళితుల హక్కుల సాధన కోసమే గాక, వారి అభ్యున్నతి కోసం కృషి చేసేందుకు తనపై మరింత బాధ్యత పెరిగిందని ఆయన వివరించారు.ప్రముఖ స్వతంత్ర సమరయోధుడు రావినారాయణరెడ్డి గ్రామానికి చెందిన తను ఆయన చూపిన బాటలో నడుస్తూ అతి చిన్న వయసులో రాజకీయ రంగ ప్రవేశంచేసి దళితులకు, అన్ని వర్గాల ప్రజలకు సంవత్సరాల తరబడి అందజేసిన సేవలకు వారు మెచ్చిన నాయకునిగా అనునిత్యం వారికి అందించిన సేవలో ఉంటూ వారిని చైతన్యం చేసిన నాయకునిగా రాష్ట్రవ్యాప్తంగా వారికి కావలసిన సేవలందిస్తున్నానని తెలిపారు. నలుదిక్కుల కలిగిన ఉన్నా పౌర సమాజం సందెల సుధాకర్ అంటే అన్ని వర్గాల నాయకునిగా, వారికి సేవలు అందించానన్నురు . అతి పిన్న వయసులో . రావి నారాయణరెడ్డి జన్మభూమిలో సర్పంచిగా విధులను నిర్వహిస్తూ అన్ని వర్గాలకు సహకారం అందించానానన్నారు . తదనంతరం వారు మెచ్చిన నాయకునిగా. భువనగిరి జెడ్పిటిసిగా విధులను నిర్వహించి వారికి నచ్చిన నాయకుడిగా చరిత్రలో పేరు ప్రఖ్యాతలు సాధించానన్నారు.. జడ్పిటిసిగా జనం మెచ్చిన నాయకునిగా. ప్రతిరోజు అనునిత్యం ప్రజాసేవ కార్యక్రమం ద్వారా నిత్యం ప్రజలు సేవాభావంతో ముందు కెళుతున్ననానన్నారు సందర్భంగా. సందెల సుధాకర్ కు రాష్ట్ర ప్రభుత్వం ఆయన చేసిన దళితులకు, ప్రజాసేవను గుర్తించి. దళిత రత్న అవార్డు ఇవ్వడం జరిగింది .

## నేడు పోతంగల్ కలాన్, పోతంగల్ కుర్దు, కాటేవాడి రెవెన్యూ సదస్సు

టైమ్స్ ఆఫ్ వార్త -గాంధారి



భూ సమస్యల పరిష్కారం కొరకు గాంధారి మండలంలోని పోతంగల్ కలాన్, పోతంగల్ కుర్దు, కాటేవాడి గ్రామాలలో బుధవారం రోజు రెవిన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ రేణుక చౌహన్ తెలిపారు.ఈ మూడు గ్రామాల సంబందించిన ప్రజలు గ్రామపంచాయతీ కార్యాలయం నందు ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు రెవెన్యూ సదస్సును నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. భూ సమస్యలున్న రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ తెలిపారు. ప్రజలందరూ మీకు ఏమైనా భూ సమస్యలున్న రైతులు,రెవెన్యూ సదస్సు అప్లికేషన్ ఫారంలో, భూ సమస్యల వివరాలను పొందుపరిచి వాటికి సంబంధించిన ఆధారాలు జిరాక్స్ పత్రాలను జత చేసి రెవెన్యూ అధికారులకు అందజేయాలని తెలిపారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు.

## నిశ్చితార్థ వేడుకల్లో పాల్గొన్న పోచారం

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ డివిజన్ పరిధిలోని పిట్లం మండల కేంద్రంలోని శ్రీ రాజ రాజేశ్వర ఫంక్షన్ హాల్లో జరిగిన బాన్సువాడ గ్రామీణ మండలం పోచారం గ్రామ మాజీ సర్పంచ్, తన సమీప బంధువు సాయి రెడ్డి కుమారుడు సంతోష్ రెడ్డి వివాహ నిచ్చితార్థ వేడుకకు కుటుంబ సమేతంగా హాజరై కాబోయే వధూ - వరులు సంతోష్ రెడ్డి - సౌగంధిక లను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసన సభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి - పుష్ప , పోచారం శంభు రెడ్డి - ప్రేమల ,మాజీ డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి - సోని రెడ్డి.ఈ నిచ్చితార్థ వేడుకకు రాష్ట్ర ఆగ్రోస్ ఛైర్మెన్ కాసుల బాలరాజు , జుక్కల్ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే హన్మంత్ షిండే , బాన్సువాడ నియోజకవర్గ నాయకులు హాజరై కాబోయే వధూ వరులకు, సాయి రెడ్డి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.



TIMES OF VARTHA (03-06-2025)MAD_nelgiri main pages (13-02).qxd 6/4/2025 3:40 AM Page 4

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com



# అపూర్వమైన పూర్వ విద్యార్థుల సమ్మేళనం

**1990-91 నాటీ విద్యార్థుల కలయిక**
**గత స్మృతులను యాది చేసుకుంటు ఆనందం**
**దాశరథి కళా వారసత్వ సంపద**
**నాటీ విద్యార్థుల సొంతం**
**నాటి ఉపాధ్యాయులను సన్మానించిన**
**పూర్వ విద్యార్థులు**
**ఆనందోత్సాహాల నడుమ సాగిన కార్యక్రమం**

టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి

చిన్నగూడూరు, మండల కేంద్రంలోని ఆదివారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1990-91 లో చదువుకున్న విద్యార్థులు ఒకే చోట కలుసుకుని, గత స్మృతులను యాది చేసుకుంటు ఆనందోత్సాహాలు జరుపుకున్నారు. 35 ఏళ్ల తర్వాత కలుసుకున్న పూర్వ విద్యార్థులు తమ పిల్లల చదువు,బాగోగులు



ఒకరిని ఒకరు అడిగి తెలుసుకున్నారు.తమకు పాఠాలు ఉపాధ్యాయులు యాదగిరి, సారంగపాణి సార్లను పూర్వ విద్యార్థులు ఘనంగా స్వాగతించి, సన్మానించారు.

**దాశరథి కళా వారసత్వ స్ఫూర్తి చిన్నగూడూరు ప్రాంత నాటీ విద్యార్థుల సొంతం**

ఇక్కడ చదువుకున్నా ప్రతి విద్యార్థులు ఒక్కొక్కరు మహానుభావులు స్ఫూర్తి తో ఎదిగిన వారేనని ఉపాధ్యాయులు పేర్కొన్నారు. 1990-91 లో చదువుకున్న విద్యార్థులు ఉన్నత




ఉద్యోగాల్లోనూ, వ్యవసాయ రంగంలోను, విదేశాల్లో స్థిరపడగా కొందరు కళా వారసత్వ సంపద ను పునికిపుచ్చుకున్నారు. మునవర్ బేగ్, జిక్కి నగేష్ లు ప్రభుత్వ ఉద్యోగం చేస్తూనే...నిరంతరం తమ కళా నైపుణ్యానికి ప్రదర్శిస్తూ మహాకవి దాశరథి కృష్ణమాచార్య, రంగాచార్య స్ఫూర్తి నందుకొని సామాజిక నేపథ్యం గల సాహిత్యం అందిస్తున్నారు.

**అమ్మ పాట యూట్యూబ్ చానెల్ లో రీలిజ్**

ఈ సందర్భంగా అమ్మా పాట మునవర్ బేగ్ గేయరచన చేయగా ఈ కార్యక్రమంలో రిలీజ్ చేశారు. మొధటి నుంచి ఎంతో సంతోషంగా కొనసాగిన ఈ కార్యక్రమం తమకు ఎంతో ఆనందాన్ని ఇచ్చిందని పూర్వ విద్యార్థులు తెలిపారు.

## ముందస్తు వర్షాలు.. రైతన్నకు ఆందోళన.. ఆశలు గల్లంతు!

టైమ్స్ ఆఫ్ వార్త - గాంధారి



వాతావరణంలో చోటు చేసుకుంటున్న అనూహ్య మార్పులు అన్నదాతలను తీవ్ర అయోమయానికి గురిచేస్తున్నాయి. సాధారణంగా జూన్ మొదటి వారంలో తొలకరి వర్షాలు కురుస్తాయి. కానీ ఈసారి మే చివరిలోనే జిల్లాలో విస్తారంగా వానలు పడటంతో రైతులు ఆనందంగా వ్యవసాయ పనులకు సిద్ధమయ్యారు. విత్తనాలు వేయడానికి పొలాలను సిద్ధం చేసుకున్నారు. అయితే, ఆ ఆనందం ఎంతో సేపు నిలవలేదు. గత మూడు రోజులుగా జిల్లాలో మళ్లీ ఎండలు మండిపోతున్నాయి. అకాల వర్షాలతో తడిసిన నేలలు ఇప్పుడు తీవ్రమైన ఎండలకు పొడిగా మారుతున్నాయి. ఈ వాతావరణ మార్పులతో అన్నదాతలు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. తొలకరి ఆశలు గల్లంతవుతున్నాయేమోనని, పెట్టిన పెట్టుబడులు కూడా వృథా అవుతాయేమోనని భయపడుతున్నారు. ప్రస్తుతం పొలాలన్నీ చురుకుగా దుక్కి దున్ని, విత్తనాలు వేయడానికి సిద్ధంగా ఉన్నాయి. ఎండలు ఇలాగే కొనసాగితే, వేసిన విత్తనాలు మొలకెత్తడం కష్టం కావచ్చని రైతులు వాపోతున్నారు. రుతుపవనాలు వస్తాయో లేదోనన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

## ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందజేసిన పోచారం

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడ నియోజకవర్గం వర్ని మండల కేంద్రం సిసిడి ఫంక్షన్ హాల్ లో వర్ని, చందూర్, మోస్రా, రుద్రుర్ మండలాల ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ఇళ్ల మంజూరు పత్రాలు పంపిణీ చేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజక వర్గ శాసన సభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి , ఆగ్రోస్ చైర్మన్ కాసుల బాలరాజు. వర్ని మండలంకు 425మంది,చందూర్ మండలం కు 94 మంది, మోస్రా మండలంకు 96 మంది, రుద్రూర్ మండలంకు 188 మందికి మొత్తం 803 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలు పంపిణీ చేసి,ఇళ్ల నిర్మాణం పైన అవగాహన కల్పించిన పోచారం శ్రీనివాసరెడ్డి . ఈ సందర్భంగా మాట్లాడుతూ నిరుపేదలందరికీ ఇల్లు మంజూరు చేయడానికి ప్రభుత్వంసిద్ధంగా ఉందని,అర్హులైన వారు ముందుకు వస్తె ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయడానికి తాను ఎల్లప్పుడూ సిద్దంగా ఉన్నానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి వర్ని మండలాల మార్కెట్ కమిటీ చైర్మన్ సురేష్ బాబా , ప్రజాప్రతినిధులు, నాయకులు,అధికారులు, లబ్ధిదారులు, తదితరులు, పాల్గొన్నారు.

## ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకం కిట్ల పంపిణీ

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకం కింద లబ్ధి పొందిన లబ్ధిదారులకు మంగళవారం నాడు కి ట్లు పంపిణీ చేయడం జరిగింది. భారత ప్రధాని నరేంద్ర మోడీ కులవృత్తులను ప్రోత్సహించడానికి కొరకు వారికి వారం రోజులు ఉచిత శిక్షణ ఇచ్చి, వృత్తిపరమైన పరికరాలను ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది. బాన్సువాడ పోస్ట్ ఆఫీస్ లో కుల వృత్తులకు సంబంధించిన పరికరాలనుఉచితంగాఅందించడం జరిగింది. అంతేకాకుండా శిక్షణ పొందిన వారికి ఆర్థికంగా బలోపేతం కావడానికి నరేంద్ర మోడీ వ్యక్తిగత లోన్లు సైతం ఇవ్వడం జరుగుతుంది. నరేంద్ర మోడీ ప్రభుత్వం అన్ని రకాల కుల వృత్తుల ప్రజల కొరకు పనిచేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు కోణాల గంగారెడ్డి, జిల్లా కార్యదర్శి శంకర్ గౌడ్, చీకట్ల రాజు, పట్టణ ప్రధాన కార్యదర్శి ఉమేష్, తదితరులు, పాల్గొన్నారు.

## 13వ వార్డులో ఇందిరమ్మ గృహ నిర్మాణానికి భూమి పూజ..



టైమ్స్ ఆప్ వార్త-బాన్సువాడ

బాన్సువాడ ఎమ్మెల్యే ,మాజీ మంత్రి, మాజీ స్పీకర్, పోచారం శ్రీనివాస్ రెడ్డి రాష్ట్రవ్యవసాయ సలహాదారులు, కాసుల బాలరాజు రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీ చైర్మన్ ప్రత్యేక కృషి తోని మంగళవారం నాడు బాన్సువాడ మున్సిపాలిటీ పరిధిలోని 13వ వార్డు టీచర్స్ కాలనీ లో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకం ద్వారా పలువురు పట్టాలు పొందిన వాళు భూమి పూజ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో 13వ వార్డ్ టీచర్స్ కాలనీ కాంగ్రెస్ పార్టీయువనాయకులు మహమ్మద్గౌస్పాషా,మున్సిపల్ సిబ్బంది, పాల్గొనడం జరిగింది.

## మిన్నంటిన రోదనలు..నిజం సాగర్ బ్యాక్ వాటర్ లో ముగ్గురు గల్లంతు

**రెండు మృతదేహాలను బయటకు.. మరొకరి కోసం గాలింపు..**

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

ఎవరో చేసిన పాపం.. ముగ్గురు యువకుల ప్రాణాన్ని తీసింది. నిజం సాగర్ బ్యాక్ వాటర్ వద్ద ఇంత లోతు ఉన్నదో లేదో తెలుసుకోకుండా, ఆ ముగ్గురు యువకులు ఈతకు వెళ్లి కనిపించని లోకానికి వెళ్లడంతో, వారి కుటుంబ సభ్యుల రోదన మిన్నంటాయి. తమ కొడుకులు ఉన్నత చదువుకొని ప్రయోజకులు అవుతారని ఎన్నో కలలు కన్నా ఆ తల్లిదండ్రులకుహాతమ కళ్ళముందే కనిపించని లోకానికి వెళ్లడంతో ఆ తల్లిదండ్రుల గర్భశోకం గర్భశోకం మిగిలించారు. సరదాగా క్రికెట్ ఆడి, నిజాంసాగర్ బ్యాక్ వాటర్ వద్ద ఈత కొట్టాలని లోనికి దిగి, నీటి లోతు తెలియక ఊపిరి అడక ఆ ముగ్గురు యువకుల మృతి చెందడం ఆ కుటుంబ సభ్యులు జీర్ణించుకోలేకపోతున్నారు. కానీ పెంచి పెద్ద చేసి ఉన్నత చదువులు చదివి, ఒక ఉన్నత స్థాయిలో ఉంటారని నమ్మిన తమకు గర్భశోకం మిగిల్చారని ఆ తల్లిదండ్రుల కన్నీళ్లు, చూపర్లను కంటతడి పెట్టించింది. కామారెడ్డి జిల్లా నిజాంసాగర్ మండలం అసలు పల్లి సమీపంలోని నిజం సాగర్ ప్రాజెక్ట్ బ్యాక్ వాటర్ లో ఈతకు వెళ్లి మధుకర్ గౌడ్, నవీన్, హర్ష వర్ధన్ గల్లంతయ్యారు. ఈ ఘటన సోమవారం సాయంత్రం చోటుచేసుకుంది. నిజం సాగర్ బ్యాక్ వాటర్ లో గల్లంతైన ముగ్గురి కోసం రాత్రి వరకు గాలించారు, చీకటి ఉండడం వల్ల గాలింపు చర్యలు మంగళవారం ఉదయం చేపట్టారు, గజ ఈతగాలతో బ్యాక్ వాటర్ లో గాలింపు చర్యలు చేపట్టగా, ఇద్దరి మృతదేహాలు బయటకు తీశారు. మరికొరికోసం గాలింపు జరుగుతుంది. స్నేహితులుగా కలిసి వెళ్లిన ఈ ముగ్గురు, హాయ్ అన్న ముగ్గురు స్నేహితులు కలిసి తిరిగేవారు. మరణంలో సైతం వీడని స్నేహబంధం. ముగ్గురు కలిసి తిరిగారు, ముగ్గురు కలిసి కనిపించిన లోకానికి వెళ్లిపోయారు.



## ఆర్గానిక్ కెమిస్ట్రీ విభాగంలో స్వర్ణపతకం అందుకున్న రమ్య చంద్రికాగౌడ్..!

టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి

మహబూబాబాద్ జిల్లా కు చెందిన సీనియర్ జర్నలిస్ట్, ప్రస్తుతం సాక్షి స్టాపర్ ఈరగాని బిక్షం కూతురు ఈరగాని రమ్యచంద్రికాగౌడ్ జవహర్ లాల్ నెహ్రూ టెక్నాలజీ యూనివర్సిటీ హైదరాబాద్ (జెఎన్ టియు) లో యంఎస్సీ లో ఆర్గానిక్ కెమిస్ట్రీ విభాగంలో టాపర్ గా నిలిచి బంగారు పతకాన్ని సాధించింది. హైదరాబాద్ జెఎన్ టియు లో మంగళవారం జరిగిన కార్యక్రమంలో రాష్ట్రగవర్నర్ జిష్ణుదేవ్ వర్మ చేతుల మీదుగా బంగారు పతకాన్ని రమ్యచంద్రికాగౌడ్ అందుకున్నారు. బంగారుపతకం సాదించిన రమ్యచంద్రికాగౌడ్ ను టియుడబ్ల్యూజేయ (ఐజేయు) మహబూబాబాద్ జిల్లాఅధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్ అభినందించారు. మరిన్ని విజయాలు సాధించాలని ఆశీస్సులు అందజేసారు. ఈ..సందర్బంగా సిహెచ్ శ్రీనివాస్ మాట్లాడుతూ సీనియర్ జర్నలిస్ట్, సాక్షి దినపత్రిక మహబూబాబాద్ జిల్లా స్టాపర్ ఈరగాని బిక్షం గౌడ్ కుమార్తె రమ్యచంద్రికాగౌడ్ అత్యున్నత ప్రతిభ ప్రదర్శించి హైదరాబాద్ జెఎన్ టియు వంటి ప్రతిష్టాత్మకమైన





విద్యాసంస్థలో, యంఎస్సీ ఆర్గానిక్ కెమిస్ట్రీ లో బంగారు పతకాన్ని సాధించడం అభినందనీయమన్నారు. జర్నలిస్ట్ ల పిల్లలకు రమ్యచంద్రికాగౌడ్ ఆదర్శనీయమని, ఆమెను స్పూర్తిగా తీసుకుని జర్నలిస్ట్ ల పిల్లలందరు శ్రద్ధగా చదవి మంచి ఫలితాలు సాధించాలని సిహెచ్ శ్రీనివాస్ కోరారు.

## బోర్లంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ ప్రొసీడింగ్ పత్రాలు అందజేత

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడ గ్రామీణ మండలం బోర్లంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం ప్రొసీడింగ్ పత్రాలను గ్రామ పంచాయతీ ఆవరణలో షేక్ సైదాబీ బేగం తరఫున( బబ్లు)కు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకులు పెద్ద పట్లోళ్ల దేవేందర్ రెడ్డి , బోర్లంమజీద్ మాజీ సదర్స్ షేక్ మహబూబ్, దడిగే అహ్మద్, సయ్యద్ ఇలియాస్ ,తదితరులున్నారు.

## పోలీసుల స్పెషల్ డ్రైవ్ తనిఖీలు

టైమ్స్ ఆఫ్ వార్త - సదాశివనగర్

కామారెడ్డి ఎస్పి రాజేష్ చంద్ర ఆదేశాల మేరకు సదాశివనగర్ పోలీసులు స్పెషల్ డ్రైవ్ చేపట్టారు. ఎస్సై రంజిత్ ఆధ్వర్యంలో సిబ్బందితో స్పెషల్ డ్రైవ్ లో భాగంగా జాతీయ రహదారి 44 ఆరావళి హోటల్ ముందర వాహనాల తనిఖీ నిర్వహించారు. ప్రజలు రోడ్డు భద్రత నియమాలను, వాహన చట్టాలను తప్పనిసరిగా పాటించాలన్నారు. కార్లల్లో సీట్ బెల్ట్ ధరించాలని, ద్విచక్ర వాహనదారులు ప్రతి ఒక్కరు సరిగా హెల్మెట్ ధరించాలన్నారు. వాహనదారులు సంబంధిత ధ్రువపత్రాలు కలిగి ఉండాలన్నారు. నిబంధనలు పాటించని వారిపై చెట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## రైతులకు భరోసా... భూభారతి..

**బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి**

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



రైతులకు భరోసా ఇవ్వడానికి రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొని భూభారతి కార్యక్రమం శ్రీకారం చుట్టిందని బాన్స్వాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి రైతులకు సూచించారు. బాన్సువాడ నియోజకవర్గం బీర్కూర్ మండలం అన్నారం గ్రామంలో మంగళవారం జరిగిన భూభారతి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సబ్ కలెక్టర్ మాట్లాడుతూ.. భూ సమస్యలను పరిష్కరించడానికి ప్రభుత్వం భూభారతి అనే కార్యక్రమాన్ని చేపట్టిందని ఆమె వెల్లడించారు. భూ భారతి వల్ల ఎన్నో ఏళ్లుగా పెండింగ్ ఉన్న సమస్యలు పరిష్కారం చేయడానికి ఈ భూభారతి ఎంతో దోహదపడుతుందని సబ్ కలెక్టర్ రైతులకు సూచించారు. భూభారతి నీ ప్రతి ఒక్కరు సభ్యులం చేసుకోవాలని ఆమె కోరారు. దశాబ్దాల కాలంగా పెండింగ్లో ఉన్న భూ సమస్యలను ఈ భూ భారతి వల్ల పరిష్కరించుకోవచ్చు అని సబ్ కలెక్టర్ వెల్లడించారు. భూ సమస్యలపై ఎలాంటి అనుమానాలు ఉన్న తమ దృష్టికి తీసుకువస్తే వాటిని పరిష్కరిస్తామని సబ్ కలెక్టర్ సూచించారు. ఈ భూభారతి కార్యక్రమం లో తాసిల్దార్ లత, మాజీ సర్పంచ్ కృష్ణారెడ్డి, రైతులు పాల్గొన్నారు.

## జేఈఈలో 553 వ ర్యాంక్ సాధించిన గుర్జల్ యువకుడు

టైమ్స్ ఆఫ్ వార్త - గాంధారి



మారుమూల పల్లె నుంచి సత్తా చాటిన యువకుడు. గాంధారి మండలం లోని గుర్జల్ చెందిన శశికిరణ్ ఇటీవల విడుదలైన జేఈఈ ఫలితాల్లో 553వ ర్యాంకు సాధించి అందరి ప్రశంసలు అందుకుంటున్నాడు. అత్యంత సాధారణ కుటుంబ నేపథ్యం నుంచి వచ్చి, జాతీయ స్థాయి పరీక్షలో అద్భుతమైన ర్యాంకు సాధించడం గొప్ప విజయం. శశికిరణ్ సాధించిన ఈ అరుదైన విజయంతో అతడి తల్లిదండ్రులు, బంధువులు, గ్రామస్తులు ఆనందంలో మునిగిపోయారు. మారుమూల ప్రాంతాల నుంచి కూడా ప్రతిభ వెలుగులోకి వస్తుందని శశికిరణ్ నిరూపించాడు. అతని పట్టుదల, కృషి ఎంతో మంది యువతకు ఆదర్శప్రాయం. శశికిరణ్ భవిష్యత్తు ఉన్నత విద్యకు, ఉన్నత స్థానాలకు ఎదగాలని గ్రామస్తులు, బంధువులు ఆకాంక్షించారు.

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
బుధవారం,
04-05-2025


# రెవెన్యూ గ్రామసభలను భూ సమస్యలు ఉన్న రైతులు వినియోగించుకోవాలి

**జిల్లాలో (2) రెవెన్యూ డివిజన్లు, (18) మండలాలు, (288) రెవెన్యూ గ్రామాలు**

**జిల్లాలో నేటి నుండి ప్రారంభమైన రెవెన్యూ సదస్సులు**

**భూ సమస్యల పరిష్కారానికి గొప్ప వేదిక భూభారతి నూతన రెవెన్యూ చట్టం**

**జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి టైమ్స్ ఆఫ్ వార్త



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన నూతన భూభారతి రెవెన్యూ చట్టం - 2025, రెవెన్యూ గ్రామసభలు ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈరోజు నుండి జూన్ 20 వరకు జిల్లా వ్యాప్తంగా అన్ని రెవెన్యూ గ్రామాలలో సదస్సులు నిర్వహించి భూ సమస్యలు ఉన్న రైతుల వద్ద నుండి దరఖాస్తులు స్వీకరించడం కోసం ఈ సదస్సులను ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ఏర్పాటు చేయనైనదనీ, జిల్లా కలెక్టర్ అన్నారు.రాష్ట్రవ్యాప్తంగా పైలెట్ ప్రాజెక్టులో భాగంగా దంతాలపల్లి మండలంలో ఇప్పటికే రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరిగిందన్నారు. రెండు బృందాలుగా రెవెన్యూ సిబ్బందిని నియమించి ఉదయం 9 నుండి 4 వరకు రెవెన్యూ సదస్సులు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇప్పటికే స్థానిక తహసీల్దారులు పూర్తిస్థాయిలో సంబంధిత రెవెన్యూ గ్రామాలలో ప్రచారం నిర్వహించి ప్రజలను చైతన్య పరచామని, సమాచారం అందించడం జరిగిందన్నారు.మంగళవారం ఆయన మహబూబాబాద్ మండలం సింగారం, నెల్లికుదురు మండలం, వావిలాల రెవెన్యూ గ్రామాలలో జరుగుతున్న సదస్సులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ప్రభుత్వం సూచించిన ప్రకారం రెవెన్యూ గ్రామసభలను పక్కాగా నిర్వహించాలని దరఖాస్తుదారులకు ముందస్తు ఫారాలను ఇవ్వాలని వారి యొక్క దరఖాస్తులను పరిశీలించి స్వీకరించాలన్నారు. సదస్సులలో ప్రత్యేక హెల్ప్ డిస్కులను ఏర్పాటు చేయాలన్నారు, వాటి ద్వారా దరఖాస్తుదారులకు తగు సూచనలు చేస్తూ దరఖాస్తులను పూరించుటకు సహకరించాలన్నారు.జిల్లా వ్యాప్తంగా ప్రతీ రోజు వచ్చిన దరఖాస్తుల స్థితిగతులను పరిశీలించి ఆన్లైన్లో నమోదు చేయాలన్నారు, అదనపు కలెక్టర్ (రెవెన్యూ ) కె. వీరబ్రహ్మాచారి, కురవి మండలం తిరుమలపురం, మొగిలిచర్ల, రెవెన్యూ గ్రామాలలో జరుగుతున్న సదస్సులను పరిశీలించారు,ప్రజలకు అనువైన ప్రదేశాలు గ్రామపంచాయతీ, రైతు వేదికలు, తదితర ప్రదేశాలలో ఎలాంటి ఇబ్బంది లేకుండా అన్ని సౌకర్యాలతో రెవెన్యూ సదస్సుల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు పక్కా ప్రణాళికతో సదస్సులు నిర్వహిస్తూ పూర్తిస్థాయిలో సిద్ధంగా ఉన్నామని ఆయన అన్నారు,

# చలో కొత్తగూడెంను విజయవంతం చేయండి



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

సింగరేణి వ్యాప్తంగా పనిచేస్తున్న సులబ్ కార్మికుల న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం నిర్వహించు చలో కొత్తగూడెం కార్యక్రమానికి సులబ్ కార్మికులు అధిక సంఖ్యలో హాజరై, విజయవంతం చేయాలని ఎస్సిసిడబ్ల్యు (ఐఎఫ్టియు) బెల్లంపల్లి రీజియన్ అధ్యక్షుడు ఎండి జాఫర్ పిలుపునిచ్చారు. మంగళవారం పట్టణంలోని యూనియన్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, గత 30 సంవత్సరాల క్రితం యాజమాన్యం కార్మికుల సౌలభ్యం కొరకు సాముహిక మరుగుదొడ్లు నిర్మించి, వాటిని నిర్వహణ సులభ్ ఇంటర్నేషనల్ సంస్థకు అప్పగించిందని, ఈ సంస్థలో పని చేస్తున్న కార్మికులకు ఇంతవరకు ఎలాంటి చట్టబద్ధ హక్కులు కల్పించడం లేదని ఆరోపించారు. కార్మికులకు సౌకర్యాలు కల్పించడంలో సింగరేణి యాజమాన్యం, సులభ్ ఇంటర్నేషనల్ సంస్థలు విఫలం అయ్యారని విమర్శించారు. గత 30 సంవత్సరాలుగా సులభ కార్మికులు సులభ కాంప్లెక్స్ దగ్గర ఉండి, విధులు నిర్వహిస్తున్నారని, మరుగుదొడ్ల శుభ్రం చేయడానికి వివిధ కెమికల్స్ వాడటంతో వారికి గుండెకు, కళ్లకు, చర్మానికి సంబంధించిన వ్యాధుల బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులు అనారోగ్యంతో బాధపడుతున్న సింగరేణి యాజమాన్యం కానీ, సులభ్ ఇంటర్నేషనల్ సంస్థ కానీ కార్మికులకు సింగరేణి ఆసుపత్రిలో కానీ ఈఎస్ఐ సౌకర్యం కానీ కల్పించడం లేదని విమర్శించారు. ఐఎఫ్టియు ఆధ్వర్యంలో అనేక పోరాటాలతో సులబ్ కార్మికులకు జీవో ప్రకారం బ్యాంకు ద్వారా వేతనాలు ఇప్పించడం జరిగిందని గుర్తు చేశారు. ఇంకా కార్మికులకు అనేక హక్కులు రావాల్సి ఉండగా, హక్కుల కల్పనలో సింగరేణి యాజమాన్యం, సులభ్ సంస్థలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తునాయన్ని విమర్శించారు. సులబ్ కార్మికుల న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని, సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేస్తూ ఐఎఫ్టియు ఆధ్వర్యంలో జూన్ 5న కొత్తగూడెం లోని సింగరేణి ప్రధాన కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ ధర్నా కార్యక్రమానికి సులభ్ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని, విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సులభ్ సంస్థ చేస్తున్న అవినీతిని అరికట్టాలని, కార్మికులకు పంజాబ్ నేషనల్ బ్యాంక్ ద్వారా ప్రమాద భీమా సౌకర్యం కల్పించాలని, ఈఎస్ఐ, పిఎఫ్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. గత సంవత్సరం నుండి పెండింగ్లో ఉన్న ఏరియాస్ ను తక్షణమే చెల్లించాలని, సులభ్ కార్మికులు చనిపోతే ఆ కుటుంబానికి 20 లక్షల రూపాయలు నష్టపరిహారం చెల్లించాలన్నారు. సులభ్ కాంప్లెక్స్ అన్నింటికి తక్షణమే మరమ్మత్తులు నిర్వహించాలని, సులభ్ కార్మికులకు ప్రతి సంవత్సరం రెండు జతల బట్టలు, బూట్లు, గ్లౌజులు, మాస్కులు, సబ్బులు అందజేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు పి మహేశ్వరి, ఎస్ కనకయ్య, ఆర్ అజయ్ లు పాల్గొన్నారు.

# ఫీజుల నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలి

**పిడిఎస్యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డి శ్రీకాంత్**

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



జిల్లా వ్యాప్తంగా విద్యాహక్కు చట్టం అదే విధంగా ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల్లో ఫీజు నియంత్రణ చట్టం అమలుకై చర్యలు చేపట్టాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పిడిఎస్యూ) రాష్ట్ర ఉపాధ్యక్షుడు డి శ్రీకాంత్ డిమాండ్ చేశారు. ఈ మేరకు పిడిఎస్యూ ఆధ్వర్యంలో మంగళవారం నస్పూర్ లో గల సమీకృత కార్యాలయ సముదాయంలో జిల్లా విద్యాశాఖ అధికారికి యాదయ్య కు వినతిపత్రం అందజేశారు. అనంతరం శ్రీకాంత్ మాట్లాడుతూ, రాష్ట్ర వ్యాప్తంగా జూన్ 12 నుండి నూతన విద్యా సంవత్సరం ప్రారంభం అవుతుందని, ఇప్పటికీ ప్రభుత్వ విద్యాసంస్థల్లో పేరుకుపోయిన సమస్యలను పరిష్కరించలేదని, ప్రభుత్వం మౌలిక వసతులు కల్పనకు కృషి చేయలేదని ఆరోపించారు. మరోపక్క విద్యార్థులు లేరనే సాకుతో రెండువేల ప్రభుత్వ పాఠశాలల మూసివేతకు ప్రభుత్వం పూనుకుంటుందని విమర్శించారు. అదేవిధంగా కార్పొరేట్, ప్రైవేట్ పాఠశాలల్లో యాజమాన్యాలు ముందస్తు అడ్మిషన్లు చేస్తూ, విచ్చలవిడిగా పాఠశాలలను నెలకొల్పుతూ, అధిక ఫీజులను వసూలు చేస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో విద్యాహక్కు చట్టం అమలుకు నోచుకోవడం లేదని, ఏ ఒక్క పాఠశాలల్లో చట్టం ప్రకారం పేద విద్యార్థులకు 25 శాతం ఉచిత అడ్మిషన్లు ఇవ్వడం లేదన్నారు. కనీసం విద్యాశాఖకు మంత్రిని సైతం కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం కేటాయించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజు నియంత్రణ కొరకు ఈ ఏడాదే ఫీజు నియంత్రణ చట్టం అమలు చేస్తామని ప్రకటించి, మరోపక్క యాజమాన్యాలు ముందుస్తు ఫీజులు వసూలు చేస్తున్నప్పటికి ఇంకా కాలయాపన చేస్తున్న పరిస్థితి ఉందన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి, విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు నిర్వహిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్యూ జిల్లా ఉపాధ్యక్షుడు పి సికిందర్, నాయకుడు కార్తీక్ లు పాల్గొన్నారు.

# నేటి నుండి మండలంలో రెవెన్యూ సదస్సులు

**భూ భారతి రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోండి**

**మండల తహాశీల్దార్ సతీష్ కుమార్**

టైమ్స్ ఆఫ్ వార్త, మండమర్రి:-



మండలంలో భూ సమస్యలపై భూభారతి రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరుగుతుందని, రైతులు తమ భూ సమస్యలపై దరఖాస్తు చేసుకొని, కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని మండల తహాశీల్దార్ సతీష్ కుమార్ మంగళవారం ప్రకటనలో తెలిపారు. మండలంలోని ఆయా గ్రామాలలో జూన్ 4 నుండి జూన్ 19 వరకు ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరుగుతుందన్నారు. రైతులు తమ భూ సమస్యలపై సంబంధిత గ్రామాల యందు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. బుధవారం మండలంలోని పొన్నారం, చిర్రకుంట గ్రామపంచాయతీల పరిధిలో రెవెన్యూ సదస్సులను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఎటువంటి అభ్యంతరాలు లేని రైతులకు పాస్ పుస్తకాలు అందజేయడమే లక్ష్యంగా రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరుగుతుందన్నారు. మండలంలో జూన్ 4, 5 తేదీలలో పొన్నారంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో, జూన్ 6, 9న వెంకటాపూర్ లోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో, జూన్ 10, 11న లేమూరు గ్రామ పంచాయతీ కార్యాలయంలో, జూన్ 12, 13న క్యాతనపల్లి ఎంపీపీ పాఠశాలలో, జూన్ 16, 17న అమరవాది ఎంపీపీ పాఠశాలలో, జూన్ 18, 19న మందమర్రికి సంబంధించి ఊరు మందమర్రి గ్రామంలోని ఎంపీపీ పాఠశాలలో, జూన్ 4, 5న చిర్రకుంట గ్రామంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో, జూన్ 6, 9న మామిడిగట్టు లోని గ్రామపంచాయతీ కార్యాలయంలో, జూన్ 10, 11న సారంగపల్లి లోని గ్రామపంచాయతీ కార్యాలయంలో, జూన్ 12, 13న తిమ్మాపూర్ గ్రామ పంచాయతీకి సంబంధించి బొక్కలగుట్ట రైతు వేదికలో, జూన్ 16, 17న అందుగులపేట గ్రామ పంచాయతీ కార్యాలయంలో రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరుగుతుందని వివరించారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, భూ సమస్యలు పరిష్కరించుకోవాలని సూచించారు.

# మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలు ఆరోగ్యం బాగుండాలని ప్రత్యేక పూజలు



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

చెన్నూరు మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ నేత నల్లాల ఓదెలు గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతుండగా ఆయన ఆరోగ్యం బాగుండాలని పట్టణంలోని ఆంజనేయస్వామి దేవాలయంలో మంగళవారం సింగరేణి రిటైర్డ్ కార్మికుల సంఘం అధ్యక్షుడు వాసాల శంకర్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. 101 కొబ్బరికాయలు స్వామివారికి సమర్పించి, మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలు త్వరగా కోలుకోవాలని భగవంతుని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు శనిగారపు రాజేశం మీ, ఆసం కొమురయ్య, ఉద్యోగులు ఆసం శంకర్, నాయిని శ్రీనివాస్, ఆరుముళ్ల నర్సింగరావు, భీమా తిరుపతి, పాత్రికేయుడు పల్లె సమ్మయ్య లు పాల్గొన్నారు.

# ప్రారంభమైన స్లాట్ బుకింగ్ విధానం..



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ సబ్ రిజిస్టర్ కార్యాలయంలో తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్లాట్ బుకింగ్ విధానం సోమవారం నుంచి అమలులోకి వచ్చింది. ఈ సందర్భంగా రిజిస్టర్ శివప్రసాద్ మాట్లాడుతూ రోజుకు 40 స్లాట్ ల ద్వారా రిజిస్ట్రేషన్ చేయవచ్చుని, ఈ విధానం ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. అనంతరం స్లాట్ బుకింగ్ ద్వారా రిజిస్ట్రేషన్ పూర్తి చేసి పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సబ్ రిజిస్టర్ కార్యాలయం సిబ్బంది, రైటర్స్, తదితరులు, పాల్గొన్నారు.

# డల్లాస్ లో కుటుంబ సమేతంగా కేటీఆర్‌ను కలిసిన జే రవీందర్

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

అమెరికాలోని డల్లాస్ లో సోమవారం నిర్వహించిన బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవం, తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా పాల్గొన్న బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ను, చెన్నూరు మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు బాల్క సుమన్ ను బిఆర్ఎస్ పార్టీ మాజీ మంత్రులను, ఎమ్మెల్యేలను బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు జే రవీందర్ కుటుంబ సమేతంగా మర్యాదపూర్వకంగా కలిశారు. సందర్భంగా విదేశీ పర్యటనలో ఉన్న కేటీఆర్, బాల్క సుమన్, బిఆర్ఎస్ పార్టీ మాజీ మంత్రులకు, ప్రజాప్రతినిధులకు వారు రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

# భద్రత నిబంధనలు కచ్చితంగా పాటించాలి

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-




గనిలో పనిచేసే ప్రతి ఒక్కరూ భద్రత నిబంధనలు కచ్చితంగా పాటించాలని బెల్లంపల్లి రీజియన్ సేఫ్టీ జిఎం కే రఘుకుమార్ తెలిపారు. జూన్ 2025 నెలలో ఘోర ప్రమాదాల నివారణకు ప్రత్రిక భద్రత అవగాహన డ్రైవ్ లో భాగంగా మంగళవారం ఏరియాలోని కేకే ఓసిపి పై భద్రత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రీజియన్ సేఫ్టీ జిఎం రఘు కుమార్ మాట్లాడుతూ, 2023, 24 జూన్ నెలల్లో నిర్వహించిన భద్రత డ్రైవ్ లను అనుసరించి ఈ సంవత్సరం సైతం అన్ని గనులు, విభాగాలలో అవగాహన కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని తెలిపారు. గనిలో పనిచేసే ప్రతి ఒక్కరూ నిబంధనలు పాటించడం తోపాటు ఎల్లప్పుడు అప్రమత్తంగా ఉండాలని, ప్రమాద నివారణ కోసం వ్యక్తిగత బాధ్యతను గుర్తించుకోవాలని సూచించారు. ప్రమాదాలను గుర్తించడం, నివారించడంపై అవగాహన పెంపొందించుకొనే అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా రక్షణ అధికారి ఎం రవీందర్, ఓసిపి మేనేజర్ కే రామరాజు, ప్రాజెక్టు ఇంజనీర్ వెంకట వంశీధర్, గుర్తింపు కార్మిక సంఘం ఏఐటియుసి ఓసిపి పిట్ కార్యదర్శి మర్రి కుమారస్వామి, సిఎంఓఏఐ ఏరియా అధ్యక్షుడు ఎస్ రమేష్ లు పాల్గొన్నారు.

# యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

యోగాతో సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమవుతుందని, ప్రతి ఒక్కరు తమదైనందిన జీవితంలో యోగాను ఆచరించి, ఆరోగ్యాన్ని పెంపొందించుకోవాలని ఆయుష్ వైద్యురాలు డాక్టర్ నీరజ, యోగా శిక్షకులు కొంపెల్లి రమేష్ కుమార్ లు తెలిపారు. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం పట్టణంలో ఆయుష్ విభాగ డాక్టర్ నీరజ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ, యోగ వాక్ చేపట్టారు. ఈ ర్యాలీ పట్టణంలోని పాత బస్టాండ్ హెచ్పీ పెట్రోల్ బంక్ నుండి మొదలుకొని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వరకు కొనసాగింది. ఈ సందర్భంగా ఆయుష్ వైద్యురాలు నీరజా, యోగా శిక్షకులు రమేష్ కుమార్ లు మాట్లాడుతూ, శరీర ఆరోగ్యాని కి యోగ తప్పనిసరని ప్రతి ఒక్కరు యోగాను ఆచరించాలని కోరారు. యోగాతో కలిగే ఉపయోగాల పై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ప్రతి సంవత్సరం జూన్ 21న యోగా దినోత్సవం నిర్వహించి, ప్రజల్లో అవగాహన పెంపొందించడం జరుగుతుందన్నారు. ప్రతిరోజు యోగా సాధనతో శారీరకంగా, మానసికంగా, దృఢంగా ఉంటామని, ఎక్కువ సమయం వెచ్చించ లేని వారు కనీసం ప్రాణాయామం ఆచరించి, సంపూర్ణ ఆరోగ్య వంతులుగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకుడు సొత్కు సుదర్శన్, భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు రాంటెంకి దుర్గరాజ్, పాత బస్టాండ్ వ్యాపార సంఘం అధ్యక్షులు వడ్లకొండ కనకయ్య, సభ్యులు నాకోటి వెంకటేశ్వర్లు, మార్కండేయ, బింగి రాజన్న, యోగ శిక్షకులు రామ్మోహన్, శిక్షకురాలు శైలజ లు పట్టణ ప్రజలు పాల్గొన్నారు.




# బహిరంగ ప్రదేశాలలో మద్యపానంపై నిషేధం కొనసాగింపు

**రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా**

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



సాధారణ పౌరులు ప్రధానంగా మహిళలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని రామగుండం కమిషనరేట్ పరిధిలోని మంచిర్యాల, పెద్దపల్లి జోన్ లలో బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం పై అమల్లో ఉన్న నిషేధాజ్ఞలను పొడిగిస్తున్నామని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా మంగళవారం ప్రకటనలో తెలిపారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి మద్యం ప్రియులు పాల్పడుతున్న ఆగడాలపై పలు ఫిర్యాదులు వస్తున్న నేపథ్యంలో ఈ చర్యలు తీసుకున్నామన్నారు. మద్యం సేవించి వీధుల్లో, రోడ్లపైన అసభ్య పదజాలంతో మాట్లాడటం, అన్ని వర్గాల ప్రజలకు ఇబ్బందిగా పరిణమించిందని, మద్యం ప్రియుల ఆగడాలకు కళ్లెం వేయడం తోపాటు ప్రజల భద్రత,రక్షణ కోసం నిషేధాజ్ఞలపై నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఈ నిషేధాజ్ఞలు జూన్ 01,2025 నుండి జూలై 01,2025 వరకు కొనసాగుతాయన్నారు.పరిస్థితుల ప్రభావం దృష్ట్యా ఈ కాలం పరిమితి పొడిగించబడే అవకాశం సైతం ఉందని తెలిపారు.నిషేధాజ్ఞలు ఉల్లంఘించిన వారిపై భారతీయ న్యాయ సంహిత (బిఎన్ఎస్)223,హైదరాబాద్ నగర పోలీస్ చట్టం,1348 ఫసలీ నిబంధనలను అనుసరించి చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.అదేవిధంగా డీజే ,డ్రోన్ లపై నిషేధాజ్ఞలను సైతం పొడగింపు ఉత్తర్వులు జారీ చేశామని తెలిపారు. చిన్నపిల్లలు, వృద్ధులు, రోగులు, విద్యార్థుల విద్యాభ్యాసానికి భంగం కలగకుండా, శబ్ద కాలుష్యం నుంచి కాపాడేందుకు భారీ సౌండ్ లతో కూడిన డిజె సౌండ్ వినియోగం పై నిషేధాజ్ఞలు విధించామన్నారు. వివిధ కార్యక్రమాల సందర్భంగా ప్రజల సమీకరణ, ప్రదర్శనల కోసం డీజే సౌండ్లు వినియోగిస్తున్నారని, అయితే వివిధ కార్యక్రమాల నిర్వహణకు మైక్ సెట్ వినియోగం తప్పనిసరి అని అనిపిస్తే, సంబంధిత డివిజన్ ఏసిపి ల నుండి అనుమతి పొందాలని సూచించారు. ఈ నిషేధాజ్ఞలు సైతం జూన్ 01,2025 నుండి జూలై 01,2025 వరకు కొనసాగుతాయన్నారు. పరిస్థితుల ప్రభావం దృష్ట్యా ఈ కాలం పరిమితి పొడిగించబడే అవకాశం సైతం ఉందని తెలిపారు.నిషేధాజ్ఞలు ఉల్లంఘించిన వారిపై భారతీయ న్యాయ సంహిత (బిఎన్ఎస్)223,హైదరాబాద్ నగర పోలీస్ చట్టం,1348 ఫసలీ నిబంధనలను అనుసరించి చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి, మంచిర్యాల్ జోన్ల పరిధిలో రామగుండం పోలీస్ కమిషనరేట్ 7(1),2016 యాక్ట్, 22(1)(ఏ) నుండి (ఎఫ్), 22(2)(ఏ)(బి), 22(3) సిటి పోలీస్ యాక్ట్, 1348 నెంబర్ 9 ఫసలీ సెక్షన్ 30 పోలీస్ యాక్ట్ 1861 ప్రకారం జూన్ 01, 2025 ఉదయం 6 గంటల నుండి జూలై 01, 2025 ఉదయం 6 గంటల వరకు అమలులో ఉంటుందన్నారు. ఈ సెక్షన్లో ప్రకారం రామగుండం కమిషనరేట్ పరిధిలో ఎలాంటి ధర్నాలు, ర్యాలీలు, రాస్తారోకోలు, సభలు, సమావేశాలు నిర్వహించకూడదని తెలిపారు. బంద్ ల పేరిట వివిధ కారణాలు చూపుతూ, బలవంతంగా వివిధ సంస్థలు, కార్యాలయాలను మూసివేయాలని ఒత్తిడి, బెదిరింపులకు గురి చేసే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామన్నారు.

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
బుధవారం,
04-05-2025


# సింగరేణి భవిష్యత్‌కు బంగారు బాటలు వేద్దాం

**అన్ని ఏరియాల్లోనూ నూతన గనుల సాధనకు ముమ్మర ప్రయత్నాలు**

**కంపెనీ అభివృద్ధికి ప్రతీ ఏరియా జీఎం ప్రణాళికలు సిద్ధం చేయాలి**

**సింగరేణి సిఎండి ఎన్ బలరామ్**



టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:- సింగరేణిలోని 12 ఏరియాల ప్రస్తుత గనుల పరిస్థితి, భవిష్యత్ లో చేపట్టబోయే గనుల సాధనకు అవలంబించాల్సిన కార్యాచరణపై సింగరేణి సీఎండీ ఎన్ బలరామ్ ప్రత్యేక దృష్టి సారించారు. ఇందుకోసం క్షేత్రస్థాయిలోకి వెళ్లి, సమీక్షలు నిర్వహిస్తూ, అధికారులు, ఉద్యోగులకు కర్తవ్య బోధన చేస్తున్నారు. ఇందులో భాగంగా సంస్థ ప్రధాన కార్యాలయమైన కొత్తగూడెంలోనే ఉంటూ, ఉద్యోగులందరినీ కలుస్తూ, వారిలో స్ఫూర్తి నింపుతున్నారు. ఇటీవల కంపెనీలోని మేనేజర్ స్థాయి అధికారులతో, అలాగే కంపెనీలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ లైసన్ అధికారులతో, ఉద్యోగ సంఘాల నాయకులతో మాట్లాడిన సీఎండీ, మంగళవారం ఏరియా జీఎం లతో ఎప్పుడూ లేని విధంగా ఒక్కొక్కరితో ప్రత్యక్షంగా సమీక్ష నిర్వహించి, భవిష్యత్ పై దిశా నిర్దేశం చేశారు. ఏరియా జీఎం లతో తొలిసారిగా సుదీర్ఘంగా 10 గంటల పాటు ప్రత్యక్ష సమీక్ష నిర్వహించారు. కంపెనీ విస్తరణపై, కంపెనీ ఎదుర్కొంటున్న సమస్యలు, వాటి పరిష్కారంలో ఏరియా జీఎంలు పోషించాల్సిన పాత్రను కూలంకశంగా వివరించారు. ఆయా ఏరియాల్లో ఉన్న సమస్యలు, వాటికి సంబంధించిన పరిష్కారాలను సూచిస్తూ, సమీక్షను కొనసాగించారు. ఈ సందర్భంగా ఉత్పత్తి సాధనలో కీలకమైన ఓవర్ బర్డెన్ తొలగింపులోనూ ఎదురయ్యే సమస్యలను తొలగించేందుకు సంబంధిత కాంట్రాక్టర్లతోనూ అప్పటికప్పుడే మాట్లాడి, వారి ఇబ్బందులను తొలగించే ప్రయత్నం చేశారు. ఈ సందర్భంగా ఏరియాల్లో బొగ్గు ఉత్పత్తితో పాటు రవాణాపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, బొగ్గు నాణ్యత, రక్షణతో కూడిన ఉత్పత్తిని సాధించాలని స్పష్టం చేశారు. పనుల్లో సమర్థత ప్రదర్శించని వారి పట్ల కఠిన చర్యలు ఉంటాయని తెలిపారు. అదేవిధంగా నూతన గనులు లేకపోతే ఇల్లందు, మణుగూరు, బెల్లంపల్లి తదితర ఏరియాల భవిష్యత్ ఉండదని, ఈ నేపథ్యంలో నూతన గనుల కోసం ముమ్మర ప్రయత్నాలు సాగించాలన్నారు. ముఖ్యంగా అటవీ అనుమతుల సాధనలో ఎలాంటి జాప్యం జరగకూడదని సూచించారు. భూగర్భ గనుల్లోనూ నష్టాల నివారణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, కంపెనీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన శాంతిఖని, అడ్రియాలా లాంగ్ వాల్ ప్రాజెక్టులో నష్టాల నివారణకు ప్రత్యేక కమిటీని సైతం ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ఉద్యోగులు యంత్రాలతో షిఫ్ట్ లో పూర్తి పనిగంటలు పనిచేసే విధంగా తగు చర్యలు తీసుకోవాలని, విధుల పట్ల నిర్లక్ష్యంగా ఉండే వారిని అవసరమైతే తొలగించాలని ఆయన ఆదేశించారు. గైర్హాజరు శాతాన్ని గణనీయంగా తగ్గించాలని, ఈ విషయంలో కఠినంగా వ్యవహరించాలని సూచించారు. నైనీ లో బొగ్గు ఉత్పత్తి పైనా ఈ సందర్భంగా సమీక్షించారు. బొగ్గు రవాణాను సాఫీగా చేయాలన్నారు. నాణ్యత పెంపుదల చర్యలో భాగంగా సత్తుపల్లి వద్ద ఒక కోల్ వాషెరీ ఏర్పాటుకు గల అవకాశాలను సైతం పరిశీలించాలని కోరారు. కొత్తగూడెంలో జరిగిన సమావేశంలో డైరెక్టర్ ఈ అండ్ ఎం డి సత్యనారాయణ రావు, డైరెక్టర్ ఆపరేషన్స్ ఎల్వి సూర్యనారాయణ, డైరెక్టర్ ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్, పర్సనల్ కె వెంకటేశ్వర్లు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కోల్ మూమెంట్ యస్డిఎం సుభాని, జనరల్ మేనేజర్ సిపిపి ఏ మనోహర్, ఏరియాల జనరల్ మేనేజర్లు, కార్పొరేట్ జనరల్ మేనేజర్లు పాల్గొన్నారు.

# జలంలో ప్రారంభమైన రెవెన్యూ సదస్సు...

**పాల్గొన్న అడిషనల్ కలెక్టర్...**



టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

రైతులకున్న భూసమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ఏర్పాటు చేసిన రెవెన్యూ సదస్సులు ఎంతో ఉపయోగపడతాయని అడిషనల్ కలెక్టర్ కిరణ్ కుమార్ తెలిపారు. ఎడపల్లి మండలంలోని జలం గ్రామంలో రెవెన్యూ సదస్సులు మంగళవారం ప్రారంభమయ్యాయి. ఈకార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ కిరణ్ కుమార్ పాల్గొని ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులను స్వీకరించి పరిశీలించారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ... గ్రామాల్లో నిర్వహించే రెవెన్యూ సదస్సులను ఉపయోగించుకోవాలని కోరారు. ఈ రెవెన్యూ సదస్సులు ఈనెల 20వ తేదీ వరకు జిల్లాలోని గ్రామాల్లో కొనసాగుతాయని వివరించారు. భూ భారతి చట్టం ద్వారా ధరణిలో పరిష్కారం కాని సాదా బైనామా,మిస్సింగ్ సర్వే నంబర్, రైతు వివరాలల్లో తప్పులు, డిజిటల్ సిగ్నిచర్ పెండింగ్, అసైన్డ్ టు పట్టా క్లాసిఫికేషన్, ప్రోహిబిటెడ్ జాబితా మార్పు, సక్సెషన్, పెండింగ్ మ్యుటేషన్, భూసేకరణ సమస్యలు, ఫారెస్ట్, ఇరిగేషన్, రెవెన్యూ డిపార్ట్మెంట్ల మధ్య డిస్ప్యూటఉన్న భూముల మార్పు,తదతర అంశాల కోసం భూభారతి ఆర్వోఆర్ చట్టాన్ని ప్రభుత్వం తీసుకొచ్చిందని,దశాబ్దాల నుంచి పెండింగ్ ఉన్న సాదాబైనామాలకు పరిష్కారంతో పాటు అసైన్డ్ భూములకు పట్టాలు అందజేస్తామని ప్రభుత్వం ప్రకటించిందన్నారు. దీనికోసం మండల తహశీల్దార్ రెవెన్యూ సిబ్బంది సిద్ధంగా ఉన్నారని,ఆయాగ్రామాల్లో నిర్వహించే రెవెన్యూ సదస్సులో రెవెన్యూ సిబ్బంది అందుబాటులో ఉంటారని తెలిపారు. ఈకార్యక్రమంలో తహసీల్దార్ దత్తాత్రి, ఉప తహసీల్దార్ అనూష, ఆర్ఐ జై ప్రకాశ్, జూనియర్ అసిస్టెంట్లు, సర్వేయర్లు, వీఆర్ఏలు, తదితరులు ఉన్నారు.

# సీజనల్ వ్యాధుల నియంత్రణే లక్ష్యంగా పనిచేయాలి

**అదనపు కలెక్టర్ అంకిత్**

**అధికారులతో సమన్వయ సమావేశం**




టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్

సీజనల్ వ్యాధుల నియంత్రణే లక్ష్యంగా అంకితభావంతో కృషి చేయాలని అదనపు కలెక్టర్ అంకిత్ అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని తన ఛాంబర్లో సంబంధిత అధికారులతో అదనపు కలెక్టర్ మంగళవారం సమన్వయ సమావేశం నిర్వహించారు. జిల్లాలో ఎక్కడ కూడా డెంగీ, చికున్ గున్యా, మలేరియా, టైఫాయిడ్, విషజ్వరాలు వంటి వ్యాధులు ప్రబలకుండా క్షేత్రస్థాయిలో కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ముఖ్యంగా డెంగీ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలని అన్నారు. పారిశుధ్య పనులు పక్కాగా జరిగేలా నిరంతరం పర్యవేక్షణ చేయాలని, దోమల నివారణకు అన్ని నివాస ప్రాంతాలలో ఫాగింగ్ చేయించాలని, నిలువ నీరు ఉన్న చోట, మురుగు కాలువలలో ఆయిల్ బాల్స్ వేయాలన్నారు. రోజువారీగా పీ.హెచ్.సీ ల నుంచి సీజనల్ వ్యాధులకు సంబంధించిన కేసుల నమోదు వివరాలను తెప్పించుకుని, ఎక్కడైనా డెంగీ కేసులు నమోదైతే చుట్టుపక్కల అన్ని నివాస గృహాల వద్ద నియంత్రణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. దోమల నివారణ మందులను గ్రామపంచాయితీలలో అందుబాటులో ఉంచుకోవాలని, వారానికి కనీసం రెండు పర్యాయాలు తప్పనిసరిగా పిచికారీ చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. నూతన విద్యా సంవత్సరం ప్రారంభం కానున్న దృష్ట్యా అన్ని పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలు, రెసిడెన్షియల్ బడులలో దోమల నివారణ చర్యలు చేపట్టాలని, పారిశుధ్య సమస్యలు లేకుండా చూడాలన్నారు. రానున్న రోజులలో సీజనల్ వ్యాధులు మరింతగా ప్రబలేందుకు ఆస్కారం ఉన్నందున అప్రమత్తతో కూడిన చర్యలు చేపట్టాలని హితవు పలికారు. ఎక్కడ కూడా తాగునీరు కలుషితం కాకుండా నీటి సరఫరాను నిరంతరం పర్యవేక్షించాలన్నారు. అన్ని నివాస గృహాలు, సంస్థలలో వారంలో రెండు రోజులు డ్రై డే నిర్వహించేలా చూడాలని, నిలువ నీటిని ఖాళీ చేయించి, దోమలు వ్యాప్తి చెందకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నివాస గృహాలు, పరిసరాలలో చెత్తా చెదారం పేరుకుపోకుండా రోజువారీగా శుభ్రం చేయించాలని, పరిసరాల పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. సీజనల్ వ్యాధుల నిర్ధారణ కోసం ప్రజలు రాపిడ్ టెస్టులు చేయించుకునేందుకు వీలుగా టోల్ ఫ్రీ నెంబర్ 9390653962 ను సంప్రదించవచ్చని తెలిపారు. అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ, జిల్లాలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా కట్టుదిట్టంగా వ్యవహరించాలని సూచించారు. ఈ సమావేశంలో జెడ్పీ సీఈఓ సాయాగౌడ్, జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారిణి డాక్టర్ రాజశ్రీ, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

**మరో వ్యక్తికి గాయాలు**

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



జిల్లాలోని తాండూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని జాతీయ రహదారిపై మంగళవారం పెగడపల్లి సమీపంలోని పత్తి జిన్నింగ్ మిల్లు వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో భూక్య రాజేష్ ట్రాక్టర్ డ్రైవర్ అక్కడికక్కడే మృతి చెందగా, మరో వ్యక్తి గాయాల పాలయ్యాడు. తాండూర్ ఎస్ఐ కిరణ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం, బెల్లంపల్లి నుండి ఆసిఫాబాద్ కు వెళ్తున్న ట్రాక్టర్ వెనుక నుండి వస్తున్న లారీ ఢీకొట్టడంతో ట్రాక్టర్ డ్రైవర్ రాజేష్ అక్కడికక్కడే మృతి చెందగా, ప్రక్కన ఉన్న రాజు అనే వ్యక్తికి తీవ్ర గాయాల పాలయ్యాడు. ప్రమాదంలో గాయపడిన రాజును చికిత్స నిమిత్తం బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతి చెందిన రాజేష్ సోమగూడెం గ్రామానికి చెందిన వ్యక్తి కాగా కుటుంబ సభ్యులకు సమాచారం అందించి, కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ తెలిపారు. అదేవిధంగా ట్రాఫిక్ కు ఎలాంటి ఆటంకం లేకుండా రహదారిపై ట్రాక్టర్,లారీని ప్రక్కకు తొలగించడం జరిగిందన్నారు.

# వైభవంగా రాజ శ్యామల మహాయాగం...

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్



బోధన్ పట్టణంలో రాజ శ్యామల మహా యాగం అత్యంత వైభవంగా భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. ఈ నెల 28నుండి ప్రారంభించిన రాజ శ్యామల మహా యాగం 183రోజుల పాటు కొనసాగుతుందని స్వామి ప్రణవానంద తెలిపారు. పట్టణంలోని రాకాసిపేట్ కంటి ఆసుపత్రి ఎదుట ఉన్న ఆశ్రమంలో చేపడుతున్న మహాయాగానికి వస్తున్న భక్తులకు నిత్యాన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలి

**నిజామాబాద్ నగర సహాయ కార్యదర్శి కుశాల్**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



అఖిల భారత విద్యార్థి సమైక్య ఏఐఎస్ఎఫ్ నిజాంబాద్ నగర సమితి ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలను మౌలిక సదుపాయాలు కల్పించాలని నిజామాబాద్ నగర ఎంఈఓ అఫిస్ లో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ నిజామాబాద్ నగర సహాయ కార్యదర్శి కుశాల్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు ఈ నెల 12 తేదీ నుంచి రాష్ట్రవ్యాప్తంగా పునర్ ప్రారంభం అవుతున్న సందర్భంగా నిజాంబాద్ నగరంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని, అదేవిధంగా శిథిల వ్యవస్థలో ఉన్న ప్రభుత్వ పాఠశాల భవనాలను నూతన భవనాలు నిర్మించాలని అదేవిధంగా ఖాళీగా ఉన్నటువంటి టీచర్ పోస్టులను భర్తీ చేయాలని, దాంతోపాటు బుక్స్, యూనిఫామ్, మంచినీటి సౌకర్యాలు విద్యార్థులకు సరిపడా బాత్రూమ్స్ అన్నీ కూడా పాఠశాల ప్రారంభం కాకముందే పూర్తి చేయాలని కోరారు. పై సమస్యల్ని అన్ని వెంటనే పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. పరిష్కారం చేయకపోతే ఏఐఎస్ఎఫ్ అధ్వర్యంలో భవిష్యత్తులో ఆందోళన కార్యక్రమం నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ముఖేష్, రమేష్, సాయి, వర్ధన్ పాల్గొన్నారు.

# మద్యంతాగి వాహనం నడిపినందుకు రెండురోజుల జైలు శిక్ష

టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్

మద్యం తాగి వాహనం నడిపినందుకు రెండురోజులు జైలు శిక్ష విధించారని మాక్లూర్ ఎస్ఐ తెలిపారు. 28. 05. 2025 రాత్రి మాక్లూర్ లో ఎక్కువ మద్యంతాగి,వాహనం నడిపినందుకు, మానిక్బండార్ తాండాకు చెందిన కేతావత్ బాలు పై, కేసు నమోదు చేసి, స్పెషల్ సెకండ్ క్లాస్ జడ్జ్ నిజామాబాద్ నూర్జహాన్ ముందు మంగళవారం ప్రవేశపెట్టగా, రెండురోజుల సాధారణ జైలు శిక్ష విధించారని మాక్లూర్ ఎస్. ఐ.రాజశేఖర్ తెలిపారు.

# భూభారతి రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి

**కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు**

టైమ్స్ అఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి



భూ సమస్యల శాశ్వత పరిష్కారం కోసం ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన భూభారతి చట్టం అమలులో భాగంగా నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సూచించారు. డిచ్పల్లి మండలం సుద్దులం, దర్పల్లి మండలం గోవింద్ పల్లి గ్రామాలలో మంగళవారం నిర్వహించిన భూభారతి రెవెన్యూ సదస్సులలో కలెక్టర్ పాల్గొన్నారు. రైతులతో ముఖాముఖి మాట్లాడి, వారి సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. భూ భారతి చట్టంలోని అంశాలను వివరిస్తూ, రైతుల సందేహాలను నివృత్తి చేశారు. భూ సమస్యలు పరిష్కరించి, రైతులకు వారి భూములపై పూర్తి హక్కులు కల్పించేందుకే ప్రభుత్వం భూభారతి చట్టం అమలు చేస్తోందని కలెక్టర్ స్పష్టం చేశారు. ఇప్పటికే మెండోరా మండలంలో పైలెట్ ప్రాతిపదికన రెవెన్యూ సదస్సులు జరిపి, క్షేత్రస్థాయి పరిశీలన పూర్తి చేశామని అన్నారు. ప్రస్తుతం జిల్లాలోని మిగతా 32 మండలాల్లో గల అన్ని రెవెన్యూ గ్రామాలలో ఈ నెల 20వ తేదీ వరకు సదస్సులు నిర్వహించేలా ప్రణాళిక రూపొందించామని తెలిపారు. తహసీల్దార్, నాయబ్ తహసీల్దార్ల నేతృత్వంలో రెండు బృందాలను నెలకొల్పి, ప్రతి రోజు ప్రతి మండలంలో రెండు గ్రామాలలో రెవెన్యూ సదస్సులు జరిపేలా చర్యలు తీసుకున్నామని కలెక్టర్ తెలిపారు. భూ రికార్డులలో పేరు తప్పులు,విస్తీర్ణం హెచ్చు తగ్గులు,వారసత్వ భూములు, భూ స్వభావం తప్పులు, నిషేధిత జాబితాలో ఉన్న భూ సమస్యలు, సర్వే నెంబర్ మిస్సింగ్, పట్టా పాస్ బుక్కులు లేకపోవడం, ప్రభుత్వ భూములను నవీకరించడం, సాదాబైనామా కేసులు, హద్దుల నిర్ధారణ, పార్ట్-బి లో చేర్చిన భూముల సమస్యలు, భూసేకరణ కేసులు తదితర భూ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులు సదస్సులలో స్వీకరించి భూభారతి కొత్త చట్టం ప్రకారం అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ జరిపి, నిర్దేశిత గడువు లోపు సమస్యలను పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా ఆగస్టు 14వ తేదీ లోపు భుభారతి కింద వచ్చిన అన్ని అర్జీలను పూర్తి స్థాయిలో పరిష్కరిస్తామని అన్నారు. నిర్ణీత షెడ్యూల్ ను అనుసరిస్తూ ఆయా గ్రామాలలో అధికారులు ఉదయం నుంచి సాయంత్రం వరకు అందుబాటులో ఉండి అర్జీలు స్వీకరిస్తారని తెలిపారు. రెవెన్యూ సదస్సుల్లో ప్రభుత్వపరంగా నిర్ణీత ప్రొఫార్మాలో ప్రింట్ చేసిన దరఖాస్తులను అందజేయడం జరుగుతుందని అన్నారు. దరఖాస్తుల స్వీకరణ పూర్తయిన అనంతరం క్షేత్రస్థాయి పరిశీలన, విచారణ కోసం వచ్చే రెవెన్యూ బృందాలకు సహకరించాలని కలెక్టర్ సూచించారు. రైతు గుర్తింపు కార్డుల రిజిస్ట్రేషన్ ప్రక్రియ, హెల్ప్ డెస్క్, జనరల్ డెస్క్ ల వద్ద సదుపాయాలు, సిబ్బంది పనితీరును కలెక్టర్ పరిశీలన జరిపి, అధికారులకు పలు సూచనలు చేశారు. అర్జీలు సమర్పించేందుకు వచ్చే వారికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. భూ సంబంధిత సమస్యలు ఉన్న వారు నిర్ణీత ప్రొఫార్మా లో సరైన విధంగా దరఖాస్తు చేసుకునేలా సహకారం అందించాలని హెల్ప్ డెస్క్ సిబ్బందిని ఆదేశించారు. కలెక్టర్ వెంట నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్ర కుమార్, తహశీల్దార్లు సతీష్ రెడ్డి, శాంత, రెవెన్యూ అధికారులు, సిబ్బంది ఉన్నారు.

# గ్రామసభలు పరిశీలించిన సబ్ కలెక్టర్..



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

గ్రామ స్థాయిలో రెవెన్యూ సమస్యల పరిస్కారం కోసం ఏర్పాటు చేసిన గ్రామ సభలను వినియోగించుకోవాలని బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మెహతో అన్నారు. మంగళవారం సాలుర మండలం లోని మందర్నా, తగేల్లి గ్రామాలలో భూభారతి అవగాహన సదస్సులలో అయన పాల్గొన్నారు. పెండింగ్ లో ఉన్న భూసమస్యల పరిస్కారం కోసం గ్రామ సభలను ఏర్పాటు చేసినట్లు వివరించారు. రైతుల నుంచి వచ్చిన దరఖాస్తులను ఆన్ లైన్ చేయాలని తహసీల్దార్ కు సూచించారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ..

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

వివిధ అనారోగ్య కారణాలతో వైద్య సహాయం కోసం ప్రభుత్వానికి దరఖాస్తు చేసుకున్న వారికి మంగళవారం బోధన్ పట్టణంలో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను అందజేశారు. పది మంది లబ్ది దారులకు కాంగ్రెస్ నాయకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాషా,మాజీ కౌన్సిలర్ శరత్ రెడ్డి, హరికాంత్ చారి, దాము, చిత్రాల ప్రమోద్ కుమార్ చిన్న పాల్గొన్నారు.



since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com



# ప్రజల కోసం జీవించిన ప్రజా నాయకుడు కామ్రేడ్ నాయక్వాడి నరసయ్య



## సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆకుల పాపయ్య

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

ప్రజల కోసం నిరంతరం తపించిన ప్రజా నాయకుడు కామ్రేడ్ నాయక్ వాడి నరసయ్య అని ఆకుల పాపయ్య అన్నారు. అర్సపల్లి మాజీ కార్పొరేటర్ సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ సీనియర్ నాయకులు అర్సపల్లి లోని స్వగృహంలో ఉదయం 3:30 గంటలకు తుది శ్వాస విడిచారు. ఈ సందర్భంగా ఆయన భౌతిక కాయానికి వివిధ ప్రజా సంఘాల నాయకులు పార్టీల నాయకులు నివాళులు అర్పించారు. ఆయన అంతిమయాత్రలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన సభలో సి పి ఐ ఏం ఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆకుల పాపయ్య మాట్లాడుతూ నిజాంబాద్ జిల్లా విప్లవోద్యమానికి అర్సపల్లి గ్రామం పురిటి గడ్డ వంటిది అన్నారు. అందులో కామ్రేడ్ నాయక్ వాడి నరసయ్య 70 వ దశకం నుండి ఈ విప్లవ ఉద్యమం కోసం చేసిన కృషి ఎనలేనిది అన్నారు. మొదట ప్రజా నాట్య మండలిని ఆరెట్టి నారాయణ గారితో కలిసి స్థాపించి, ఆ ప్రజానాట్యమండలి ద్వారా సమాజంలో ఉన్న రుగ్మతలను, అసమానతలను పోగొట్టడానికి అనేక కార్యక్రమాలు చేశారన్నారు. ముఖ్యంగా కుట్ర వీధి భాగోతంలో ఆనాటి ప్రభుత్వ విధానాలను ఎండగట్టారు అన్నారు. పరిష్కారం, నాంది లాంటి నాటికలను ఆయన బృందం విరివిగా ప్రదర్శించారనీ తెలిపారు. సిరిసిల్ల జగిత్యాల పోరాటంలో ఈ నాటికలను విస్తృతంగా అన్ని ప్రాంతాల్లో ప్రదర్శించారు. ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పి డి ఎస్ యు) మొట్టమొదటి మహాసభ 1974లో జరిగిన సభలో కుట్ర వీధి భాగోతాన్ని నాయక్వాడి నరసయ్య బృందం ప్రదర్శించింది అని తెలిపారు. న్యూ డెమోక్రసీ పార్టీ తరపున అర్సపల్లి నుంచి కౌన్సిలర్ గాను కార్పొరేటర్ గాను పోటీ చేసి గెలుపొంది అర్సపల్లి లో అనేక అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించారని తెలిపారు. అక్కడి ప్రజలందరికీ నిత్యం అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారంలో ఎల్లప్పుడూ ముందుండేవాడని తెలిపారు. విద్య వైద్యం అక్కడి ప్రజలకు అందడం కోసం తన వంతు ప్రయత్నం చేశారని తెలిపారు. అందుకే అర్సపల్లి ప్రజలందరూ ఆయనను చిన్న నుంచి పెద్ద వరకు తాత అని పిలుచుకుంటూ తమ ఇంట్లో సభ్యుడిగా భావిస్తారని అన్నారు. నిజాంసాగర్ ఉద్యమంలోనూ సింగూరు నీళ్లను ఇందూరుకు అందివ్వాలని ఉద్యమంలోనూ తాను ముందున్నాడని తెలిపారు. అఖిలభారత రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్షుడు వేల్పూర్ భూమయ్య మాట్లాడుతూ సారంగాపూర్ చక్కెర కర్మగారాన్ని కాపాడుకోవడం లోనూ అక్కడ చెరుకు ఉత్పత్తిదారుల సంఘం ఏర్పాటు చేయడంలోనూ ఆయన కీలక పాత్ర పోషించారని తెలిపారు. 1970లో నాటి నుంచి నేటి వరకు తాను తుది శ్వాస విడిచేంతవరకు రైతాంగ సమస్యల పరిష్కారం కోసం ప్రజల కోసం ఆలోచించేవాడని అన్నారు. ఎన్నడూ విప్లవోద్యమాన్ని వీడని గొప్ప ప్రజా నాయకుడని అన్నారు. అలాంటి నాయకుడు అనారోగ్యంతో భౌతికంగా దూరం కావడం ప్రజా ఉద్యమాలకు తీరనిలోటని అన్నారు ఆయన ఆశయం సమసమాజమని అంతరాలు లేని సమాజం కావాలని కోరుకున్నాడని అలాంటి సమాజాన్ని సాధించడమే ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అన్నారు. అందుకోసం తమ పార్టీ నిబద్ధతతో కృషి చేస్తుందని తెలిపారు. నివాళులర్పించిన వారిలో అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి సాయి రెడ్డి, అరుణోదయ రాష్ట్ర కార్యదర్శి ఎన్. దాసు, బీడీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర నాయకులు చింత భూమేశ్వర్, సూర్య శివాజీ, అఖిలభారత రైతు సంఘం రాష్ట్ర నాయకులు వి. ప్రభాకర్, ప్రజాపంథా నాయకులు వెంకటి, సి పి ఎం జిల్లా కార్యదర్శి రమేష్ బాబు, సిపిఐ నాయకులు కంజర భూమయ్య, కాంగ్రెస్ పార్టీ మాజీ కార్పొరేటర్ ప్రస్తుత రాష్ట్ర రైతు కార్పొరేషన్ సభ్యులు గడుగు గంగాధర్, బిజెపి మాజీ ఎమ్మెల్యే ఎండల లక్ష్మీనారాయణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు నరాల రత్నాకర్, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ డివిజన్ కార్యదర్శి పరుచూరి శ్రీధర్, నగర కార్యదర్శి సాయి బాబా, అర్సపల్లి మాజీ కార్పొరేటర్ లు నవీన్, వెంకటేశ్వర్లు, ప్రజానాట్య మండలి వ్యవస్థాపక సభ్యులు నాగన్న, వివిధ ప్రజా సంఘాల నాయకులు, బంధువులు అర్సపల్లి ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# క్యూ ఎస్ ఇ వి ప్రోగ్రాం కింద విత్తనాలు అందజేత..

టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్



క్వాలిటీ సీడ్స్ ఎవిరి విలేజ్ అనే ప్రోగ్రాం కింద మాక్లూర్ రైతు వేదికలో 10 కిలోల వరి బస్తాలు 50 రూపాయలు విలువగలవి, ఒక పెసర 2 కిలోలది, ఆసక్తి ఉన్న రైతులకు రుద్రూర్ రీసెర్చ్ స్టేషన్ నుండి వచ్చిన అధికారులు అందించారు. రైతులు పంటావేసిన తరువాత,మధ్యమధ్యలో రుద్రూర్ వ్యవసాయ శాస్త్రవేత్తలు వచ్చి, పరిశీలించి, తగిన సూచనలు, శాఖహాలు, తెలియజేస్తారని రుద్రూర్ వ్యవసాయ శాస్త్రవేత్త చంద్రకళ తెలియజేశారు. కార్యక్రమంలో మాక్లూర్ మండల వ్యవసాయ అధికారిని పద్మ, నిజామాబాద్ మార్కెటింగ్ డైరెక్టర్ వెంకటేశ్వర్ రావు, రవి ప్రకాష్, ఏ ఇ ఓ లు, రైతులు పాల్గొన్నారు

# టిప్పర్ ఢీకొనడంతో వ్యక్తి మృతి

టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్



అతివేగంతో టిప్పర్ ఢీకొనడముతో వ్యక్తి మృతి చెందారు. స్థానికులు, మాక్లూర్ పోలీసులు తెలిపిన ప్రకారం వివరాలు ఇలాఉన్నాయి. మాక్లూర్ మండల కుర్మ సంఘం అధ్యక్షులుఆశన్న యొక్క అన్న, ముల్లంగి గ్రామానికి చెందిన బూరోళ్ల నడిపి గంగాధర్ (లక్ష్మన్ )తన స్వంతపనుల మీద మాదాపూర్ వెళ్లి,తన టీ వి ఎక్స్ ఎల్ పై తిరిగి వస్తుండగా, మార్గం మధ్యంలో ఎదురుగా వస్తున్నా ఏ పి 29 డబ్ల్యు 2127 నంబరుగల ఇసుక టిప్పర్ (ఎంటీ )అతి వేగంతో వచ్చి ఢీకొట్టడంతో,బలమైన గాయలయ్యాయని, చికిత్స నిమిత్తం హాస్పిటల్ తరలించేలోపు అక్కడిక క్కడనే మృతి చెందాడని స్థానికులు, పోలీసులు, తెలిపారు.మృతునికి కుమారుడు,మనుమడు మనమరాలు ఉన్నారు.మృతుని కుమారుడు బూరోళ్ల రాజు పిర్యాదు మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నామని మాక్లూర్ ఎస్ ఐ రాజశేఖర్ తెలిపారు.

# ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ...

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్



బోధన్ పట్టణంలోని 37 వ వార్డులో లబ్దిదారులకు మంజూరైన ఇందిరమ్మ ఇల్లు నిర్మాణానికి కాంగ్రెస్ నాయకులు భూమి పూజ చేశారు.ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు మంగళవారం పట్టణంలోని పలు వార్డులో లబ్దిదారులతో కలిసి కాంగ్రెస్ పార్టీ నాయకులు భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పాషా,మాజీ కౌన్సిలర్ తూము శరత్ రెడ్డి,దాము, హరికాంత్ చారి, చిత్రాల ప్రమోద్ కుమార్ చిన్న, జావిద్, ఖలీమ్ తదితరులున్నారు.

# నాగన్‌పల్లిలో గ్రామ సభ..

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్




బోధన్ మండలం లోని నాగన్ పల్లి గ్రామంలో మంగళ వారం గ్రామసభ నిర్వహించారు.భూ సమస్యల పరిష్కారం కోసం రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ విట్టల్ తెలిపారు.ఈ రెవెన్యూ సదస్సులో ఆరు ధరఖ స్తులు రైతుల నుంచి అందినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్ఐ గంగాధర్,రెవెన్యూ సిబ్బంది,రైతులు పాల్గొన్నారు.

# టీఎస్ యుటిఎఫ్ బడిబాట కరపత్రాలను ఆవిష్కరించిన డీఈవో


టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ విద్యావిభాగం



మన పిల్లలను మన ఊరి బడిలో చేర్పిద్దాం.. నాణ్యమైన విద్యను పొందుదాం.. ఫీజుల భారాన్ని తగ్గించుకుందాం.. అనే నినాదంతో తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన ప్రచార జాతా కరపత్రాలను జిల్లా విద్యా శాఖ అధికారి పి. అశోక్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డిఇఓ అశోక్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో నమోదు పెంచే కార్యక్రమాన్ని టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టడం అభినందనీయం అని అన్నారు. జిల్లాలోని ఉపాధ్యాయులందరు బడిబాట కార్యక్రమంను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి డి. సత్యానంద్, జిల్లా అధ్యక్షుడు ఓ. రమేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి జి. గంగాధర్, జిల్లా ట్రెజరర్ ఎన్. రాజారామ్, జిల్లా కార్యదర్శి వి. సాయన్న, జిల్లా కమిటీ సభ్యులు ఎమ్. బాజన్న, టి. లింగం పాల్గొన్నారు.

# జంలం చెరువును ముదిరాజ్‌లకు అప్పగించాలని తహసిల్దార్‌కు వినతి

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలం, జంలం గ్రామంలోని ముదిరాజ్ కులస్తులు తమ గ్రామంలోని సుమారు 30 ఎకరాల విస్తీర్ణం గల పెద్ద చెరువును ఎడపల్లి మత్స్యకార సొసైటీ అక్రమంగా ఆక్రమించుకుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈచెరువును తమకు అప్పగించాలని వారు రెవెన్యూ శాఖ అధికారులను వారు కోరుతున్నారు.ఈమేరకు ఎడపల్లి మండల ముదిరాజ్ సంఘం నాయకులు ఎడపల్లి తహసీల్దార్ దత్తాత్రికి మెమొరాండం అందజేశారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు సున్నపు ఒడ్డెన్న మాట్లాడుతూ... జంలం గ్రామంలో దాదాపు 100 ముదిరాజ్ కుటుంబాలు నివసిస్తున్నాయని. ప్రత్యేక రెవెన్యూ గ్రామమైన జంలం శివారులో రెండు చెరువులు ఉన్నాయని, వాటిలో పెద్ద చెరువు తమకు జీవనాధారమన్నారు. అయితే, ప్రస్తుతం ఈ చెరువు ఎడపల్లి మత్స్యకార సొసైటీ ఆధీనంలో ఉండటంతో తాము ఉపాధి కోల్పోతున్నామని వాపోతున్నారు.ఈ విషయమై రెవెన్యూ, మత్స్యశాఖ అధికారులు విచారణ చేపట్టి, చెరువును జంలం ముదిరాజ్ కులస్తులకు అప్పగించి న్యాయం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. అంతేకాకుండా, గ్రామానికి ఇరువైపులా ఉన్న రెండు చెరువు కట్టలపై ఉపాధి హామీ పథకం ద్వారా పండ్ల మొక్కలు నాటి, తమ కుటుంబాలకు ఉపాధి కల్పించాలని కూడా వారు కోరారు.. ఈసమస్యపై ఉన్నతాధికారులు దృష్టి సారించి, తక్షణమే చర్యలు తీసుకోవాలని జంలం ముదిరాజ్ సంఘం డిమాండ్ చేస్తోందని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి వై జనార్ధన్ , కోశాధికారి అశోక్, ఆంజనేయులు,మల్లేష్, రమేష్, రాజు, స్వామి, అబ్బయ్య, నరేందర్, సుభాన్ తదితరులున్నారు.

# నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి

## ఏబీవీపీ ఆధ్వర్యంలో జిల్లా విద్యాశాఖ అధికారికి వినతి

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ




ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా అనుమతులు లేకుండా నడుపుతున్న ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలపై కఠిన చర్యలు తీసుకోవాలని ఏబీవీపీ ఆధ్వర్యంలో జిల్లా విద్యాశాఖ అధికారికి వినతిపత్రం అందజేశారు. నిజామాబాద్ జిల్లాలో ప్రభుత్వా నిబంధనలకు వ్యతిరేకంగా నడుస్తున్న ప్రవేట్ కార్పొరేట్ పాఠశాలల పై కఠిన చర్యలు తీసుకోవాలని ఏబీవీపీ ఆధ్వర్యంలో జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏబీవీపీ ఇందూర్ విభాగ్ కన్వీనర్ కైరి శశిధర్ మాట్లాడుతూ.. నిజామాబాద్ జిల్లాలో ఉన్నటువంటి ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలు జీవో నంబర్లు తుంగలో తొక్కి అధిక ఫీజులు వస్తువులు చేస్తున్న నారాయణ, శ్రీ చైతన్య, కాకతీయ, ఎస్సార్, ఎస్.ఎస్.ఆర్, నిషిత ఇంటర్నేషనల్ ఇలా చాలా స్కూల్స్ ఫీజుల పేరిట బుక్స్ స్టేషనరీ ఎలాంటి గ్రౌండ్ అనుమతులు లేకుండా నడుస్తున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని ఏబీవీపీ డిమాండ్ చేశారు. వీటి పైన జిల్లా విద్యాధికారి తక్షణమే చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో ఉన్న కొన్ని స్కూళ్లకు సి బి ఎస్ ఈ, ఇంటర్నేషనల్ స్కూల్స్ అని రకరకాల తోక పేర్లతో ఉన్న పాఠశాల పై కఠిన చర్యలు తీసుకోవాలని, సి బి ఎస్ ఈ పర్మిషన్ లేనటువంటి నిషిత ఇంటర్నేషనల్ స్కూల్ యాజమాన్యం పైన కఠిన చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా నడుస్తున్న పాఠశాలలపై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని, విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి అధిక ఫీజులు వసూలు చేస్తున్న పాఠశాలల గుర్తింపును రద్దు చేయాలని, బుక్స్ యూనిఫామ్స్ పేరిట విద్యను వ్యాపారంగా మారుస్తు అధిక ఫీజులు వసూలు చేస్తున్న పాఠశాల పై కఠిన చర్యలు తీసుకోవాలని అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఎబివిపి డిమాండ్ చేసింది. లేని పక్షంలో రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున స్కూల్ ల ముందు ధర్నాలు నిర్వహిస్తామని హెచ్చరిస్తున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శి వంజారి బాలకృష్ణ, కంటేశ్వర్ జోనల్ ఇంచార్జ్ దుర్గా దాస్, సిద్ధు, అంబరీష్, సన్నీ, ఈశ్వర్, శ్రీశాంత్, నితీష్, లక్ష్మణ్, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్






11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని కంటేశ్వర్ల గల పాలిటెక్నిక్ గ్రౌండ్ నుంచి పాత కలెక్టర్ గ్రౌండ్ వరకు యోగ వాక్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయుష్ డిపార్ట్మెంట్ సభ్యులు, వివిధ ప్రభుత్వ అనుబంధ సంస్థలు, యోగా అసోసియేషన్ నిజామాబాద్ జిల్లా సభ్యులు పాల్గొన్నారు. ఇందులో భాగంగా చిన్నారుల విన్యాసాలు అందరిని మంత్రముగ్ధుల్ని చేశాయని డబ్ల్యూహెచ్వో జిల్లా అధ్యక్షురాలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రాజశ్రీ, జిల్లా యోగా సంఘం బాధ్యులు, యోగ గురువులు, యోగ శిక్షకులు పాల్గొన్నారు.

# మూగజీవాలకు వ్యాధి నిరోదక టీకాలు

టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్

మూగ జీవాలకు వ్యాధినిరోధక టీకాలు,పశువైద్య పశువర్ధక శాఖఆధ్వర్యములో, మాక్లూర్మండల పశువైద్యులు డాక్టర్ కిరణ్ దేశ్ పాండే, డాక్టర్ ఉమమాసహెర్, గొటుముకుల గ్రామంలో వేశారు. ఈ సందర్భముగా మాట్లాడుతూ, తొలకరి జల్లులు కురియడం వలన వచ్చే కొత్తగడ్డి తినడంతొ గేదలలో గొంతు వాపువ్యాధి, ఆవులలో జబ్బవాపువ్యాది, అలాగే గొర్లలో చిటుకు రోగం వచ్చే అవకాశం ఉన్నందున, మూగ జీవాలు కలిగిన రైతులు ఉచిత టీకాలు వేయించాలన్నారు. కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది,పశులు కలిగిన రైతులు పాల్గొన్నారు.



TIMES OF VARTHA (03-06-2025)MAD_nelgiri main pages (13-02).qxd 6/4/2025 3:40 AM Page 8

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com



# ఎప్పటికప్పుడే ఓటింగ్ శాతం వెల్లడి

**ఎన్నికల సంఘం కీలక నిర్ణయం**

**సరికొత్త సాంకేతిక వ్యవస్థతో అనుసంధానం**

**మొదటిసారిగా బీహార్ ఎన్నికల్లో ప్రయోగం**




న్యూఢిల్లీ: ఓటర్ల ఓటింగ్ శాతం విషయంలో ప్రతిపక్షాల నుంచి నిరంతరం ఆరోపణలను ఎదుర్కొంటున్న ఎన్నికల కమిషన్, కొత్త వ్యవస్థను ప్రవేశపెట్టాలని నిర్ణయించింది. సకాలంలో ఓటింగ్ డేటాను అందించడానికి సాంకేతికత ఆధారిత వ్యవస్థను ప్రారంభిస్తున్నట్టు కేంద్ర ఎన్నికల సంఘం తెలిపింది. ఎన్నికల వేళ సకాలంలో ఓటింగ్ శాతం డేటాను అందించేందుకు ఒక సరికొత్త వ్యవస్థను ప్రవేశపెడుతున్నట్టు కేంద్ర ఎన్నికల సంఘం తెలిపింది. అది ఒక క్రమబద్ధీకరించిన, సాంకేతికతో నడిచే వ్యవస్థ అని స్పష్టం చేసింది. దీని వల్ల మాన్యువల్ రిపోర్టింగ్ పద్ధతిలో జరిగే ఆలస్యాన్ని గణనీయంగా తగ్గించవచ్చని పేర్కొంది. 'ఈ కొత్త వ్యవస్థ ద్వారా, పోలింగ్ జరిగే రోజున ప్రతి రెండు గంటలకు ఒకసారి ప్రిసైడింగ్ అధికారులు (పీఆర్ఓ) కొత్త ఈసీఐఎన్ఈటీ అప్లికేషన్‌లో ఓటర్ల ఓటింగ్‌ను నేరుగా నమోదు చేయగలుగుతారు. దీని వల్ల పోలింగ్ ట్రెండ్‌ను ఎప్పటికప్పుడు తెలుసుకోవడానికి వీలవుతుంది' అని ఈసీ తెలిపింది. 'ఓటింగ్ డేటాను ఇప్పుడు పీఆర్ఓలు పోల్ ముగిసిన వెంటనే ఈసీఐఎన్ఈటీ లో నమోదు చేస్తారు. వారు పోలింగ్ స్టేషన్ నుంచి బయలుదేరే ముందే ఈ ప్రక్రియ అంతా పూర్తి చేస్తారు. కనుక గతంలోలాగా ఆలస్యం జరిగే అవకాశం గణనీ యంగా తగ్గుతుంది. నియోజక వర్గాల వారీగా నవీ కరించిన ఓటింగ్ శాతం ఇప్పుడు యాప్‌లోనే అందు బాటులో ఉంటుంది. అయితే నెట్‌వర్క్ కనెక్టివిటీకి లోబడి ఇది ఉంటుంది' అని ఈసీ స్పష్టం చేసింది.

మొదటిసారిగా బీహార్ ఎన్నికల్లో ప్రయోగం ఈసీఐఎన్ఈటీ సాంకేతిక వ్యవస్థను తొలిసారిగా బీహార్ ఎన్నికల్లో ఎన్నికల సంఘం ఉపయోగించనుంది. ఈ ఏడాది చివర్లో బీహార్ అసెంబ్లీ ఎన్నికలు ఉన్నాయి. ఈక్రమంలో ఈ ఎన్నికల్లో కొత్త యాప్ సేలవను ఎన్నికల సంఘం ఉపయోగిచే అవకాశం ఉంది. గతంలో ఓటింగ్ డేటాను మాన్యువల్‌గా సేకరించి, ఫోన్ కాల్స్, ఎస్ఎంఎస్ లేదా మెసేజింగ్ యాప్‌ల ద్వారా రిటర్నింగ్ ఆఫీసర్‌కు పంపేవారు. దీని వల్ల ఓటింగ్ శాతం చాలా ఆలస్యమయ్యేది.

## గాజాలో 27 మందిని కాల్చి చంపేసిన ఇజ్రాయెల్ దళాలు



మానవతా సహాయక పంపిణీ కేంద్రంకు వెళుతున్న జనులపై మంగళవారం ఇజ్రాయెల్ దళాలు కాల్పులు జరిపి కనీసం 27 మందిని పొట్టనబెట్టుకుంది. మూడు రోజుల్లో ఇలాంటి ఘటన జరగడం ఇది మూడోది. ఇదిలావుండగా నిర్దేశించిన మార్గంలో కాకుండా వేరే మార్గంలో తమ దళాలను సమీపించిన, హెచ్చరిక కాల్పులను కూడా లెక్కచేయని 'కొంత మంది అనుమానితులను' లక్షంగా చేసుకుని కాల్పులు జరిపినట్లు ఇజ్రాయెల్ సైన్యం తెలిపింది. గాజా దక్షిణ ప్రాంతంలోని సహాయ కేంద్రం వద్ద మానవతా సహాయ పంపిణీ కార్యక్రమం జరుగుతున్నప్పుడు ఈ కాల్పులు జరిగాయి. రఫాలోని గాజా హ్యూమానిటేరియన్ ఫౌండేషన్(జిహెచ్ఎఫ్) మానవతా సహాయ పంపిణీ కేంద్ర సమీపంలో ఈ దాడులు జరిగాయి. కాగా ఆకలితో అలమటిస్తున్న పౌరులపై ఇజ్రాయెల్ దళాలు ఇలా దాడులు చేయడాన్ని హమాస్ తీవ్రంగా ఖండించింది. మంగళవారం ఉదయం జరిపిన కాల్పుల్లో కనీసం 27 మంది చనిపోయారని గాజా ఆరోగ్య మంత్రిత్వ రికార్డుల శాఖకు చెందిన జహెర్ అల్‌వహీది తెలిపారు. రఫాలోని ఫీల్డ్ హాస్పిటల్‌లో ఇప్పటి వరకు 184 మంది గాయాలతో చేరారని, వారిలో 19 మంది ఆసుపత్రికి వచ్చేలోగా గాయాలతో చనిపోయారని, మరో ఎనిమిది మంది ఆసుపత్రికి వచ్చాక గాయాలతో చనిపోయారని రెడ్‌క్రాస్ అంతర్జాతీయ కమిటీ ప్రతినిధి హిషాం మ్హన్నా తెలిపారు. ఇక చనిపోయిన 27 మంది భౌతిక కాయాలని ఖాన్ యూనిస్‌లోని నాసర్ హాస్పిటల్‌కు తరలించారు. సహాయ పంపిణీ కేంద్రం వద్ద తమకు ఎలాంటి పంపిణీ జరగలేదని, అయితే ఏమీ పొందకుండానే తిరిగి వస్తుండగా ఇజ్రాయెల్ దళాలు తమపై నలువైపులా నుంచి కాల్పుల జరిపిందని రషా అల్‌నహల్ అనే ప్రత్యక్షసాక్షి తెలిపింది. ఇదిలావుండగా మరింత మంది ఇజ్రాయెలీ బందీలను విడుదల చేయడానికి హమాస్ ఒప్పుకోకపోవడంతో ఇజ్రాయెల్, హమాస్ మధ్య కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందంను మార్చిలో ఇజ్రాయెల్ తృణీకరించింది. ఇజ్రాయెల్ దాడుల్లో 2023 అక్టోబర్ 7 నుంచి ఇప్పటి వరకు 54వేల పాలస్తీనీయులు ప్రాణాలు కోల్పోయారు.

## పార్లమెంటు ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేయాలి

'మొదటి పేజీ తరువాయి'

ఎండీఎంకే, సీపీఐ, సీపీఐఎంఎల్, వీసీకే, జెఎంఎం, ఎన్సి, ఆర్ఎస్పీ, శివసేన (యూబీటీ) సహా అనేక పార్టీల నాయకులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. సమావేశం అనంతరం కాన్స్టిట్యూషన్ క్లబ్‌లో జరిగిన సంయుక్త విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ నేతలు జైరామ్ రమేష్, దీపేంద్ర హుడా, టీఎంసీ ఎంపీ డెరెక్ ఓబ్రెయిన్, ఎస్పీ నేత రాంగోపాల్ యాదవ్, ఆర్జేడీ ఎంపీ మనోజ్ ఝా, శివసేన (యూబీటీ) ఎంపీ సంజరు రౌత్ మాట్లాడారు. ప్రత్యేక పార్లమెంటు సమావేశం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేసినట్టు ప్రతిపక్ష నాయకులు తెలిపారు. కాంగ్రెస్ నాయకుడు జైరామ్ రమేష్ మాట్లాడుతూ పహల్గాం ఉగ్రవాద దాడి తరువాత ప్రతిపక్షాలు దేశ సాయుధ దళాలకు మద్దతు ఇచ్చాయని అన్నారు. "అమెరికా కాల్పుల విరమణ ప్రకటించిన వెంటనే, మేము ప్రత్యేక సమావేశాన్ని డిమాండ్ చేశాం. సాయుధ దళాలకు ధన్యవాదాలు తెలియజేయాలని అనుకుంటున్నాం. ఆపరేషన్ సిందూర్, అమెరికా కాల్పుల విరమణ ప్రకటించిన అన్ని అంశాలకు, పాకిస్తాన్‌ను ఒంటరి చేయడానికి మేము తీసుకున్న చర్యలు, దేశ ప్రయోజనాలలో మేము ఎంత విజయవంతమయ్యామనే దానిపై ప్రభుత్వం సమాధానం చెప్పాలని మేము కోరుకుంటున్నాం" అని అన్నారు. మేము (ప్రతిపక్షం) కూడా అదే కారణంతో డిమాండ్ చేశామని ఆయన తెలిపారు. "అనేక పార్టీల ప్రతినిధులు తమ అభిప్రాయాలను ఇతర దేశాల ముందు ఉంచు తున్నారు. కాబట్టి ప్రభుత్వం కూడా అదే అభిప్రాయాన్ని పార్లమెంటుతో పంచుకోవాలని కోరుకుంటు న్నాము" అని హుడా అన్నారు. "రాహుల్ గాంధీ, వివిధ పార్టీల ఇతర ఎంపీలు కూడా ఇదే డిమాండ్ చేశారు" అని పేర్కొన్నారు.

## భూములకు భూధార్ నంబర్‌ఏకైక గుర్తింపు..

'మొదటి పేజీ తరువాయి'

ద్వారా వీటిని పరిష్కరిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమం రైతులకు న్యాయం చేయడంతో పాటు, భూ రికార్డులలో పారదర్శకతను తీసుకొస్తుందని మంత్రి హామీ ఇచ్చారు.

**అత్యంత పారదర్శకంగా భూభారతి చట్టం**

**డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క**



ఎక్కడైనా ప్రభుత్వ మిగులు భూములు ఉంటే వాటిని ప్రజా వినియోగం కోసం ఉపయోగించుకునేలా అసైన్ మెంట్ కమిటీలను తిరిగి ప్రవేశపెట్టబోతున్నా మని, అలాగే భూభారతి చట్టాన్ని అత్యంత పారదర్శకంగా తీసుకు వచ్చినట్లు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. రైతులకు ఎంతో ఉపయోగపడే చట్టాన్ని జాగ్రత్తగా ఈ చట్టాన్ని రూపకల్పన చేశామని, ఈ కొత్త చట్టాలపై రైతులకు అవగాహన కల్పిస్తూ సదస్సులు కూడా నిర్వహిస్తున్నా మన్నారు. గతంలో భూమికి రకం కట్టడం వల్ల రైతులకు భూమి ఎంతో ఉందో తెలిసేది, ఏటా రకం కట్టడం వల్ల రికార్డుల్లో భూమి మారితే వెంటనే రైతులకు తెలిసేదన్నారు. కానీ గత ప్రభుత్వం నిర్వాకం వల్ల రైతులకు వివరాలు తెలియకుండా పోయిందన్నారు. దేశంలో అరుదైన చట్టం భూభారతి : భూభారతి లాంటి చట్టం మన దేశంలో చాలా అరుదుగా వస్తాయని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. ధరణి వల్ల రైతులు ఆఫీసుల చుట్టు తిరిగి తిరిగి అలసిపోయారే తప్ప పరిష్కారం దక్కలేదన్నారు. అధికారుల నుంచి జరిగిన పొరపాట్లను కూడా సరిదిద్దలేకపోయారని విమర్శించారు. ఈ పరిస్థితిపై ఆలోచన చేసిన కాంగ్రెస్ పార్టీ ధరణిని బంగాళాఖాతంలో వేస్తామని మాట ఇచ్చామని ఇచ్చిన మాట ప్రకారం ధరణిని తొలగించి దాని స్థానంలో భూభారతి-2025 కొత్త రెవెన్యూ చట్టాన్ని తీసుకువచ్చామన్నారు. ఈ చట్టం గురించి ప్రస్తావన వచ్చిన ప్రతిసారి ప్రజా ప్రభుత్వం, రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ పేరు ప్రస్తావనకు వస్తుందన్నారు. ఈ ఏడాది నాట్లు ప్రారంభం కాకముందే రైతు భరోసా నగదు రైతు ఖాతాల్లో జయ చేయనున్నట్లు మంత్రి అన్నారు.

## ట్రంప్ ఫోన్ చేయగానే..

# మోడీ లొంగిపోయారు

'మొదటి పేజీ తరువాయి'



లొంగిపోండి' అనగానే మన ప్రధాని మోడీ 'ఎస్ సార్' అని చెప్పి ట్రంప్ మాటను పాటించారు' అని రాహుల్ ఎద్దేవా చేశారు. ఈ సందర్భంగా 1971 యుద్ధం గురించి రాహుల్ గుర్తు చేశారు. 'ఫోన్ కాల్స్ లేని 1971 యుద్ధ సమయంలో ఒక విమానం వచ్చింది. అయినా ఇందిరా గాంధీ 'నేను చేయాల్సింది నేను చేస్తాను' అని అన్నారు. అదే తేడా. అదే వ్యక్తిత్వం. వారంతా (బీజేపీ) ఇలాగే ఉన్నారు. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి వారికి లొంగిపోయే లేఖలు రాసే అలవాటు ఉంది. అయితే గాంధీ జీ, నెహ్రూ, సర్దార్ పటేల్.. లొంగిపోయిన వ్యక్తులు కాదు. అగ్రరాజ్యాలను ఎదిరించిన వ్యక్తులు' అని రాహుల్ తెలిపారు. అలాగే, మోడీ ప్రభుత్వం కుల గణన చేయాలని తీసుకున్న నిర్ణయం కూడా ఎన్నికల కోసమే అని విమర్శించారు. మహిళా రిజర్వేషన్లను పదేళ్లు వెనక్కి నెట్టారని, కులగణనను కూడా అలానే చేస్తారని రాహుల్ విమర్శించారు. అలాగే, మధ్యప్రదేశ్ కాంగ్రెస్‌లో సరైన నాయకులు ఉన్నారని, కానీ వారి చేతులు కట్టివేయబడ్డాయని అన్నారు. "రాష్ట్రంలో కాంగ్రెస్ సిద్ధాంతాలు, కాంగ్రెస్ కార్యకర్తలు, కాంగ్రెస్ సిద్ధాంత నాయకులకు కొరత లేదు. బిజెపిని ఓడించగల ప్రతిభతో నిండి ఉంది. కానీ మీ చేతులు కట్టివేయబడ్డాయి' అని గాంధీ అన్నారు. కాంగ్రెస్ నాయకులను జాతి గుర్రాలు, పెళ్లి గుర్రాలు, కుంటి గుర్రాలుగా రాహుల్ విభజించారు. కుంటి గుర్రాలు పదవీ విరమణ చేయాల్సిందేనని చెప్పారు.

## లీగల్ మెట్రాలజీ వల్లనే వినియోగదారులకు రక్షణ..


టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



వివిధ వ్యాపారాల్లో కిరాణా షాపుల్లో, సూపర్ మార్కెట్లో, హెూటల్స్ లలో, బార్ షాపుల్లో, తూకాలల్లో మోసాలతో పాటు యం.ఆర్.పి. కన్నా ఎక్కువ వసూలు జరుగుతున్న నేపథ్యంలో లీగల్ మెట్రాలజీ శాఖ క్రీయా శీలకంగా ఉండాలని కోరుతూ ఇందూరు వినియోగదారుల సంక్షేమ సమితి నిజామాబాద్ జిల్లా లీగల్ మెట్రాలజీ అధికారులకు విన్నవించింది. వినియో గదారుల మండలి జాతీయ ప్రధాన కార్యదర్శి సాంబరాజు చక్రపాణి, భారత వినియోగదారుల సమాఖ్య రాష్ట్ర కార్యదర్శి సందు ప్రవీణ్, నిజామాబాద్ జిల్లా ఇందూర్ వినియోగదారుల సంక్షేమ సమితి నేతృత్వంలో జిల్లా అధ్యక్షుడు పెందోట అనిల్, ఉపాధ్యక్షుడు వి. యన్. వర్మ, కార్యదర్శులు గైని రత్నాకర్, మహాదేవుని శ్రీనివాస్, యాటకర్ల దేవేష్ నిజామాబాద్ లోని లీగల్ మెట్రాలజీ నూతన కార్యాలయాన్ని సందర్శించి అక్కడి అధికారులకు వినతిపత్రం సమర్పించారు. లీగల్ మెట్రాలజీ రూల్స్ 2011 ను పకడ్బందీగా అమలు చేసినట్లయితే వినియోగదారులు నిత్య జీవితంలో మోసాలు 90% వరకు తగ్గుతాయని, వినియోగదారుల ప్రతినిధులు తెలిపారు. ఈ క్రమంలో నూతనంగా అమలులోకి వస్తున్న లీగల్ మెట్రాలజీ రూల్స్ పై వ్యాపారస్తులకు, వినియోగదారుల ప్రతినిధులకు, వివిధ శాఖల అధికారులకు ఈనెల 14 నుంచి ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో అవగాహనా కార్యక్రమాలు ప్రారంభించనున్నట్లు సాంబరాజు చక్రపాణి తెలిపారు. చాంభర్ ఆఫ్ కామర్స్, వ్యవసాయ శాఖ ల సమన్వయంతో కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు.

## ఎడపల్లిలో 25 క్వింటాళ్ల రేషన్ సన్నబియ్యం స్వాధీనం...

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



ఎడపల్లి మండలంలో అక్రమంగా తరలిస్తున్న రేషన్ సన్న బియ్యాన్ని ఎడపల్లి పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.ఎడపల్లి ఎస్సై వంశీ కృష్ణారెడ్డి తెలిపిన వివరాలిలా ఉన్నాయి.,ప్రభుత్వం పేదలకు పంపిణీ చేసే సన్న బియ్యం నిజామాబాద్ నుండి బోధన్ వైపు అక్రమంగా తరలిస్తున్నారన్న పక్కా సమాచారంతో పోలీసులు అప్రమత్తమయ్యారు.ఈ సమాచారం మేరకు ఎడపల్లి మండలంలోని సాటాపూర్ ఎక్స్ రోడ్ వద్ద వాహన తనిఖీలు చేపట్టారు.ఈ క్రమంలో జమ్లం గేట్ నుండి సాటాపూర్ ఎక్స్ రోడ్ మధ్యలో నంబర్ ప్లేటు లేని ఒక మహేంద్ర పికప్ వాహనం అతివేగంగా రావడంతో పోలీసులు వెంటనే అప్రమత్తమై వెంబడించారు.వాహనాన్ని పట్టుకుని ఆపి అందులోని డ్రైవర్‌ను విచారించగా,ఆర్మూర్ నుండి ధర్మాబాద్ వైపు వెళ్తున్నట్లుగా తెలియజేశాడు.అయితే, వాహనంలోని బ్యాగులను తనిఖీ చేయగా,అందులో సన్న బియ్యం ఉన్నట్లు గుర్తించారు.అక్రమంగా తరలిస్తున్న ఈ బియ్యాన్ని వెంటనే ఎడపల్లి పోలీస్ స్టేషన్‌కు తరలించారు.స్వాధీనం చేసుకున్న బియ్యం సుమారు 25 క్వింటాళ్లు ఉంటుందని ఎస్సైవంశీ కృష్ణా రెడ్డి పేర్కొన్నారు.ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు

## టైమ్స్ ఆఫ్ వార్త కథనానికి స్పందన





టైమ్స్ ఆఫ్ వార్త - గాంధారి

గాంధారి మండల కేంద్రంలో మెయిన్ రోడ్డు ఎస్ మార్ట్ ప్రక్కన శ్రీరామ్ నగర్ కాలనీలో కనీస సౌకర్యాలు లేని కాలనీలు.. ఈ విషయన్ని టైమ్స్ ఆఫ్ వార్త ప్రచురించిన కథనానికి సంబంధిత అధికారులు వెంటనే స్పందించి సిసి రోడ్డు నిర్మాణం తక్షణమే చేపట్టారు.


టైమ్స్ ఆఫ్ వార్త
కనీస సౌకర్యాలు లేని కాలనీలు..

## ఉచిత కంప్యూటర్ శిక్షణ..

హైదరాబాద్ : నవతెలంగాణ సాహితీ సంస్థ ఆధ్వర్యంలో గత పది సంవత్సరాలుగా ఉచింగా కంప్యూటర్ శిక్షణ అందిస్తుంది. ప్రస్తుతం ఎలాంటి పోటీ పరీక్షలు రాయాలన్న కంప్యూటర్ పరిజ్ఞానం ఎంతో అవసరం. విద్యార్థులకు నిరుద్యోగులకు, మహిళలకు, వయోపరిమితి లేకుండా అందరికీ అవకాశాన్ని కల్పిస్తు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నారు.
అవసరము ఆసక్తి కలిగిన వారు వెంటనే దరఖాస్తు చేసుకోగలరు.

**PRINTED, PUBLISHED & OWNED BY** MANKALA DASU, H.NO, 3-8-289, Road No. 2 SURYODAYA COLONY , LB NAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor MANKALA DASU, RNI NO. **APTEL/2007/22828** CELL: 9705506999